వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 1, మార్చి 2025 | 16 పేజీలు

## ఆన్‌లైన్‌లో సర్వేవివరాలు పక్కాగా నమోదుచేయాలి




జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16లో..




## మరో ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..

# ఇక విమానాలు ఎగురుడే

సుమారు 32 సంవత్సరాల కిందట మూతపడిన మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు మళ్లీ రెక్కలు

వరంగల్ వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరింది

భారత్, చైనా యుద్ధ టైంలో కీలక సేవలు

ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం

హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త): అభివృద్ధికి కేంద్రం ఫీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి 150 కి.మీ పరిధిలో మరో ఎయిర్‌పోర్ట్ ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో మామునూరు ఎయిర్‌పోర్ట్ పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని కేంద్రమంత్రి ఆదేశించారు.

2 లో..



## ఇంటర్మీడియెట్ పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి

మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

ఇంటర్మీడియెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మ చారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 5నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నందున పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి అయిందని, ప్రశ్నపత్రాలు జిల్లాలకు చేరుకున్నాయని, రేపటి నుండి ప్రశ్నపత్రాలు స్ట్రాంగ్‌రూం నుండి పోలీస్‌స్టేషన్‌కు చేరుతాయన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉండాలని, సమీపంలోని జీరాక్స్ షాపులు మూసివేయాలని, పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్‌లు అనుమతి లేదని, విద్యార్థులు పూర్తిగా చెక్ చేసిన తర్వాతే లోపలికి పంపాలన్నారు. ఇన్విజిలెటర్లు, ఇతర సిబ్బంది ఎవరు కూడా సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లరాదన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

వివరాలు 16వ పేజీలో

## జిల్లేడు వనమా...

# హరిత ప్రాంగణమా...



రూ.4 కోట్ల 19 లక్షల నిధులు జిల్లేడ్ల పాలు...

హేమాచల క్షేత్ర పరిధిలో ఉన్న హరిత హోటల్ నిర్వహణలో అధికారులకు చిత్తశుద్ధి లేదా...?

నిర్వహణ కరువై శిధిలావస్థకు చేరిన హరిత హోటల్‌పై కలెక్టర్‌కి పట్టింపు లేదా...?

పర్యాటకులు వసతిగృహాలు లేక ఇబ్బందులు పడుతున్నా.. అధికారులకు చిన్న చూపేందుకు...?

మంత్రి సీతక్క దృష్టి సారిస్తే తప్ప హరిత హోటల్ మనగడలోకి రాదంటున్న పర్యాటకులు...

ములుగు జిల్లా, ప్రభాతవార్త : ఏ ముహూర్తాన పునాదిరాయి వేశారో కానీ ఆ హరిత హోటల్ నేటికీ ప్రారంభానికి నోచుకోలే... భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంలా ఉన్న మల్లూరు హేమాచల క్షేత్ర పరిధిలో ఉన్న హరిత హోటల్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరి అంపశయ్యపై ఉంది. ఆ ప్రాంగణంలో జిల్లేడులు మొలిచి ఆ ప్రాంతమంతా జిల్లేడు వనాన్ని తలపిస్తున్నాయి. ఏలిననాటి శని హరిత హోటల్ భవనానికి చుట్టుకుందేమో... నిర్మించి ఏళ్లు గడిచిన నేటికీ ప్రారంభానికి నోచుకోక.. పగుళ్లు పట్టి,సీలింగ్లు ఊడిపోయి, బాత్రూంలలో సింకులు పగిలిపోయి, విద్యుత్ పరికరాలు దొంగలపాలై,జిల్లెల్లతో మినీ జంగల్ గా మారిన ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.

2లో..

# మరో ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్.. ఇక విమానాలు ఎగురుడే

మొదటిపేజీ తరువాయి

### ఇక ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతమవుతాని ఆయన అన్నారు. ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

భారత్, చైనా యుద్ధ టైంలో కీలక సేవలు

మామునూరు ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు కట్టడానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్‌పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్‌వే విస్తరణ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), టెర్మినల్ బిల్డింగ్, నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వివరించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ టైంలో కీలక సేవలు అందించాయి. సుమారు 32 సంవత్సరాల కిందట మూతపడిన మామునూరు ఎయిర్‌పోర్టుకు మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న మామునూరు ఎయిర్‌పోర్టు నుంచి మళ్లీ విమానం ఎగరనుంది.

### వరంగల్ వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరింది మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ మంత్రి కొండా సురేఖ వెల్లడి.

వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరింది అని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వరంగల్ జిల్లా ప్రజల అదృష్టమని ఆమె వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా వాసులు గాల్లో తేలే వార్త ఇది అని పేర్కొన్నారు. ఓరుగల్లు వాసులు ఎళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేసింది అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు. మమునూరు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ అంశంపై తీవ్రంగా చేసినట్టు చెప్పారు. మామునూరు విమానాశ్రయాన్ని అతి త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె వెల్లడించారు. ఈక్రమంలోనే.. మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో తమ ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున సహకారం అందించాలని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. జిల్లా మంత్రిగా తాను జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి.. మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన పలుమార్లు చేసినట్టు చెప్పారు. ఆ సందర్భంలో... గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి హోదాలో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో సంప్రదింపులు జరిపినట్టు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ జిల్లా మొత్తం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



### ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు. బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ రెడ్డి..


వరంగల్ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ తేలియజేస్తు విమానాశ్రయ అభివృద్ధి !! నిర్వహణ కొరకు ఆమోదం తెలియజేస్తూ అనుమతులను మంజూరు ఇచ్చిన సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేస్తున్నాం. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి వలనే ఓరుగల్లుకు మహా బహుమతి లభించింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరియు ఓరుగల్లు ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది అని మరోసారి స్పష్టమైంది. ఓరుగల్లు విమానాశ్రయం అభివృద్ధి వలన కనెక్టివిటీ, ఉద్యోగాలు మరియు ప్రాంతీయ అభివృద్ధి పెరుగుతుంది అని అన్నారు.

ఓరుగల్లు ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి నిరూపిస్తూ ఓరుగల్లు విమానాశ్రయ నిర్వహణ మరియు అభివృద్ధి కొరకు అనుమతులు మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దాని కోసం కృషి చేసిన కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి కి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బిజెపి హన్మకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఓరుగల్లు విమానాశ్రయం అభివృద్ధి వలన కనెక్టివిటీ, ఉద్యోగాలు మరియు ప్రాంతీయ అభివృద్ధి పెరుగుతుంది అని రావు పద్మ రెడ్డి గారు ఆశభావం వ్యక్తం చేశారు.



# జిల్లేడు వనమా... హరిత ప్రాంగణమా...







మొదటిపేజీ తరువాయి

ములుగు జిల్లాలో పర్యాటకానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పే అధికారులు మాత్రం మల్లూరు హేమాచల క్షేత్రం పరిధిలో ఉన్న హరితను మాత్రం నిరక్ష్యంగా వదిలేశారు. ములుగు జిల్లాలో గట్టమ్మ, తాడ్వాయి, మేడారం, బొగత పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు హరిత వసతి గృహాలు సేవలందిస్తున్నాయి. అధికారులకు చిత్తశుద్ధి లేదు ఏమోగానీ మల్లూరు హరిత హోటల్ గాలికి వదిలేసారని పర్యాటకులు అంటున్నారు.

### నిర్వహణలోకి వస్తే ఆదాయం ఘనమే...

4 కోట్ల 19 లక్షల రూపాయల నిధుల వ్యయంతో నిర్మించిన హరిత హోటల్ నిరాధారణకు గురవడంత జిల్లాలో పర్యాటకానికి విచ్చేసే పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యాటకాల ఖిల్లాగా ఉన్న ములుగు జిల్లాలో ఎన్నో చూడదగిన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. రెండో యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన శ్రీ హేమాచల లక్షీ ్మ నరసింహ ఆలయ దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇక్కడ మెరుగైన వివిధ సౌకర్యం కల్పించగలిగితే ఆదాయం ఘనంగానే ఉంటుందని పర్యాటకులు అంటున్నారు. సుదూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చిన భక్తులు, పర్యాటకులు ఏటూరు నాగారం అభయారణ లాంటి ప్రాంతాల అటవీఅందాలను వీక్షి స్తూ, బొగతా జలపాతం, మేడారం సమ్మక్క సారలమ్మ, లక్నవరం సరస్సు, రామప్ప దేవాలయం వంటి ప్రాంతాల సందర్శనకు నిత్యం వందలాదిమంది వస్తూ ఉంటారు. పొరుగు రాష్ట్రాలైన చతిస్ ఘడ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర లాంటి సుదూర ప్రాంతాలనుండి వచ్చే పర్యాటకులకు ఇక్కడ విడిది కల్పించగలిగితే పర్యాటక రంగ అభివృద్ధిలో జిల్లా మరో ముందడుగు వేసినట్టే అని పర్యాటకులు అంటున్నారు.

### సుదూర ప్రాంత పర్యాటకులకి తప్పని ప్రైవేటు లాడ్జిల తిప్పలు...

పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి వచ్చి పర్యాటకులతో పాటు, లక్షీ ్మనరసింహస్వామి దర్శనానికి వచ్చి భక్తులకు విడిది సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులతో వచ్చిన వారికైతే ఇక్కడ విడిది చేయాలంటే చాలా కష్టమే. శనివారం, ఆదివారాలలో లక్షీ ్మ నరసింహ స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. దర్శన సమయం ఆలస్యమైన, ఒక పూట విశ్రాంతి తీసుకుందాం అనే ఆలోచనతో స్థానికంగా ఉందామన్న ఇక్కడ వసతి గృహాలు లేక నిరాశతో వెను తిరుగుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. హరిత హోటల్ నిర్మాణాన్ని వినియోగంలోకి తీసుకొస్తే పర్యాటకులకు, భక్తులకు మల్లూరు లక్షీ ్మ నరసింహస్వామి క్షేత్ర దర్శనం మరపురాని అనుభూతిగా మిగులుతుందని సందర్శకులు అంటున్నారు.

### హరిత హోటల్ వినియోగంలోకి తీసుకురావడంలో కలెక్టర్ చొరవచూపాలంటున్న పర్యాటకులు...




వారాంతాలలో, ముఖ్యమైన పర్వదినాలలో ఎందరో ప్రముఖులు విచ్చేసి మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఉన్న హరిత హోటల్ వినియోగంలోకి తీసుకురావడంలో జిల్లా కలెక్టర్ త్వరలో చూపాలని పర్యాటకులు, భక్తులు కోరుతున్నారు. హరిత హోటల్ నిర్వాహనకి సంబంధించిన సంబంధిత శాఖ అధికారులను ప్రభాతవార్త ప్రతినిధి హరిత హోటల్ నిర్వహణ, హోటల్ నిరక్ష ్యంగా వదిలేసిన అంశంపై టీజీటీడీసీ జిఎం (తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్) ను చరవాణిలో సంప్రదించి నిరక్ష ్యంగా ఉన్న హరిత హోటల్ నిర్వహణపై వివరణ కోరగా అందుకు సంబంధించిన సమాచారం వేరే శాఖ పరిధిలో ఉందని, పూర్తి సమాచారం తెలుసుకుని తెలియజేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపితే తప్ప హరిత హోటల్ నిర్వహణ గాడిలో పడదని పర్యాటకులు అంటున్నారు.

# కోటగడ్డ ఆర్ అండ్ బి రోడ్డు పనుల్లో నాణ్యత డొల్లా..!

**-బీటి రోడ్డు ఇంచు మందం కూడా వేయకుండా**

**-ఆదరా బాదరాగా పనుల పూర్తి**

**-ప్రశ్నార్థకంగా మారిన రోడ్డు మనుగడ**



*బయ్యారం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*

గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023-24సంవత్సరంలో మండలంలోని దామెర చెరువు నుండి కోటగడ్డ ఆర్ అండ్ బి రోడ్డు పనులకు గాను అధికారులు సుమారుగా 3నుండి 4కోట్ల నిధులు వెచ్చించారు. రోడ్డు మధ్యలో కల్వర్టులు, బీటిరోడ్డుకు కలిపి సుమారు 3కిలోమీటర్ల పనులకు అధికారులు ఎస్టిమెట్ వ్యయంతో టెండర్ ద్వారా సదరు కాంట్రాక్టర్ పనులు పొందగా ఇటీవల కాలంలో సదరు గుత్తెదారు పనులు మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆదరాబాదరాగా పూర్తిచేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. బీటిరోడ్డు పనుల్లో లేయర్ల వారిగా పలు దఫాలుగా వివిధ రకాల కంకరను పరిచి రోలింగ్, క్యూరింగ్ చేసి అనంతరం బీటి వేయాలి. బీటి వేసే ముందు పైన తేలిన పాత కంకర రోడ్డుపై చెత్త,చెదారం లేకండా తొలగించి శుభ్రం చేసి రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా సదరు కాంట్రాక్టర్ బీటి నిర్మాణ పనులు ఇంతుమందం కూడా వెయ్యకుండా పనులు పూర్తిచేసినట్లు రైతులు, వాహన దారులు ఆరోపిస్తున్నారు. కోటగడ్డ రోడ్డు మధ్యలో పంటకాల్వల నిమిత్తం మోరీల నిర్మాణం కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకమైన ఇసుక, డస్ట్‌తో కల్వర్టు నిర్మాణాలు చేశారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

**-బీటి రోడ్డు నిర్మాణం ఇంచుమందం కూడా వేయలేదు:గంగావత్ మేగ్య**



మట్టిపై బీటి పలుచగా పరిచారు. రోడ్డుపై నెలరోజులు వాహనాలు తిరిగితే ఎక్కడి పెచ్చులు అక్కడే లేచి పోతాయి. కోట్లు ఖర్చుపెట్టి ఇలా ఎవరైనా పనులు చేస్తారా అని మండిపడ్డారు. రోడ్డు వేసేటప్పుడు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంగా రోడ్డు నిర్మించారు.

**-కోటగడ్డ బీటిరోడ్డు ఎన్ని రోజులు ఉండదు:గంగావత్ రాంచంద్రు**



రోడ్డు పక్కనే మా పొలంలో మట్టి తీసి రోడ్డుకు పోసుకున్నారు. పొలంలోకి వెళ్లకుండా బొందలు చేశారు. పొలంలోకి పోయేందుకు 10వేలు ఖర్చుచేసి స్వతంగా పైపులు కొనుగోలు చేసి వేసుకున్నా. ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పటించకుండా రోడ్డు పనులను ఆదరాబాదరాగా ముగించారు. ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి ఏఈ అనిల్‌ను వివరణ కోసం ఫోన్‌చేయగా స్పందించలేదు. అదేవిధంగా ఆర్ అండ్ బి డిఈ శ్యామ్ చరణ్‌సింగ్‌ను వివరణ కోసం ఫోన్‌లో ప్రయత్నించగా వారు స్పందించలేదు.

## ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

**-డాక్టర్ గుగులోతు రవి**

*మరిపెడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



ప్రభుత్వ దవాఖానలోనే గర్భిణీ స్త్రీలు ప్రసవించే విధంగా ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మరిపెడ పిహచ్‌సిలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణి స్త్రీ ప్రభుత్వ దవాఖానాల్లో మొదటి మూడు నెలల్లో నమోదు అయ్యేవిధంగా చూడాలన్నారు. ప్రతి బుధవారం, శనివారాల్లో పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ క్రమం తప్పకుండా ఇచ్చి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా టిబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమంతప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. అసంక్రిమిత వ్యాదులైన బిపి, షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్‌కు క్రమంతప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు. వేసవిలో వడదెబ్బ తగుల కుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఓఆర్ఎస్ ద్రావణాలు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, పద్మ, లక్ష్మి, పల్లెదవాఖానా సిబ్బంది అఖిల, ఉపేంద్ర, సిరి, ఝాన్సీ, సతీష్, సాయిశ్రీ, తరణి, సరిత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి ఆలయానికి రూ.50వేలు అందజేత

*మరిపెడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



మండలంలోని రాంపురం గ్రామంలో శుక్రవారం యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రావుల రంజిత్‌రెడ్డి రూ.50వేలు ఆలయానికి కలర్లు వేయడానికి విరాళంగా అందజేశారు. గ్రామయాదవ సంఘం తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు గంగమ్మతల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్ము నరేష్, మాడుగుల సోమన్న, కొమ్ము మల్లయ్య, వల్లపు లింగయ్య, కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

*మరిపెడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*

మండలంలోని గుండెపూడి గ్రామంలో శుక్రవారం గౌడ కులస్థుల ఆరాద్య దైవం కంఠమహేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్థులు కంఠమహేశ్వర స్వామికి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మకు జలబిందెలతో, పంచామృతాలతో, టెంకాయలు కొట్టి, పొట్టేలును బలిచ్చి నైవేద్యం సమర్పించి భక్తు శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. లింగాల మహేష్‌గౌడ్, బొడపట్ల శ్రీనివాస్, లింగాల మహేందర్, శ్రీకాంత్, వీరస్వామి, ఉప్పలయ్య, బుచ్చిబాబు, గ్రామ గౌడకులస్థులు పాల్గొన్నారు.



## మేరు కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మేరు సంఘం గౌరవ సలహాదారు రామగిరి సత్యనారాయణ**

*మరిపెడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



మేరు కులస్థులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మేరు సంఘం గౌరవ సలహాదారు రామగిరి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం టైలర్స్‌డేను పురస్కరించుకొని మేరు కులదైవం జటగిరి శంకర దాసమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ టైలర్స్‌ను శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ప్రజలు రెడీమెడ్ దుస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున టైలర్‌లకు బిజినెస్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కులవృత్తిని నమ్ముకొని టైలర్ పనిచేస్తున్న వారికి పూటగడవడమే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి మేరు కులస్థులకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీర్తి నర్సింగరావు, గుంటి రవి, వెన్ను ఉపేందర్, మాడిశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థికసాయం

*కురవి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన సంగ్యం వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా గ్రామకాంగ్రెస్ పార్టీ తరుపున రూ.6వేలు ఆర్థికసాయంగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని స్థానిక కృష్ణకాలనీలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో సైన్స్ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ దాసరి మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్‌లతో తమలో ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని ప్రాజెక్టుల ద్వారా తెలుపగా సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఎంఈవో వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని శాస్త్రవేత్తల మాదిరిగా విద్యార్థిని విద్యార్థులు దేశ శ్రేయస్సు కోసం పనిచేయాలని ఆ దిశగా ముందడుగు వేయాలని కోరారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను పరిశీలించిన ఎంఈవో వారిని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ దాసరి మదు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పాఠశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రొత్సహిస్తున్నామన్నారు. పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, సి ఇంచార్జ్ లక్ష్మినారాయణ, సుస్మిత, ఇర్షాద్, పిఈటి యాకన్న, ఏవో సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాశం మల్లయ్యకు సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళులు

*కురవి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*

మండలంలోని రాజోలు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ గ్రామకమిటీ సభ్యుడు పాశం మల్లయ్య విద్యుత్‌షాక్‌తో మృతిచెందడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సిపిఐం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మలేడి కోటయ్యల ఆధ్వర్యంలో పాశం మల్లయ్య భౌతికకాయానికి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. వారి మృతి వారి కుటుంబానికే కాకుండా సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. వ్యవస్థ మారాలంటే కమ్యూనిజమే సరైనటువంటి మార్గమని నమ్మిన వ్యక్తి పాశం మల్లయ్య అని కొనియాడారు. గంధసిరి శ్రీనివాస్, శంకర్, వెంకన్న, బిక్షపతి, ఉప్పలయ్య, కృష్ణ, వెంకన్న, మంజుల, సైదులు, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్, తరుణ్, వంశీ, రాజోలు గ్రామస్థులు ఉన్నారు.




## కస్తూరిభాలో ఘనంగా సైన్స్‌డే వేడుకలు

*కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో నేషనల్ సైన్స్‌డే సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సైన్స్‌డే సందర్భంగా నూతన సైన్స్ లాబ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులు తయారు చేసిన 'కంట్రోల్ ఎలక్ట్రికల్ ఎనర్జీ ఇన్ అవర్ స్కూల్' 'ఎకో సిస్టమ్' పుడ్ వాటర్ ఎనర్జీ' 'చంద్రయాన్ 3 రాకెట్ ప్రయోగం' వంటి ప్రయోగపూర్వక ప్రాజెక్టులను ప్రదర్శించారు. సైన్స్ క్విజ్ కాంపిటేషన్, డ్రాయింగ్ కాంపిటేషన్, వ్యాసరచన పోటీ, వక్తృత్వ పోటీలు మరియు మూఢనమ్మకాల నిషేధంపై ఎనిమిదవ తరగతి విద్యార్థినీలు అశ్విని, అలేఖ్యలు సోది రూపక ప్రదర్శన మరియు నేడు ప్రపంచాన్ని వణికిస్తున్న ప్లాస్టిక్ కాలుష్య నివారణపై స్కిట్ మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయురాళ్లు, ప్రిన్సిపాల్ సునీత సైన్స్‌డే ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ, సైన్స్ పట్ల శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించుకోవాలని, సైంటిస్టులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ప్రసంగించారు. ప్రిన్సిపాల్ చల్ల సునీత, సైన్స్ ఉపాధ్యాయురాళ్లు విజయ, నళిని, అరుణ, మణిమాల, సుజాత, శిరీష, సరిత, రాజమణి, సుజాత, ఏఎన్ఎం లక్ష్మి, పీఈటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆదర్శ సైన్స్ ఎక్స్‌పో-2025

*కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో-2025 ఆకట్టుకుంది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నూతన ఆవిష్కరణలు, సైన్స్ ఎగ్జిబిట్లు, సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకో..భవిష్యత్తును తీర్చిదిద్దుకో...జాతీయ సైన్స్ దినోత్సవం వర్థిల్లాలి వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఛైర్మన్ కరుణాకర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థి స్థాయి నుండే ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ధృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వినియోగించాలన్నారు. కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాజలింగమూర్తి హత్య విచారణపై సీఎం దృష్టి పెట్టాలి

**హత్యపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి**

**పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :*



హత్యకు గురైన రాజలింగమూర్తి విచారణ పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని ఆయన మృతి పై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హత్యకు గురైన సామాజిక కార్యకర్త నాగవల్లి రాజలింగమూర్తి కుటుంబ సభ్యులను శుక్రవారం కలిసి పరామర్శించి రాష్ట్ర పౌర హక్కుల సంఘంకమిటీ రాజలింగమూర్తి హత్య ఉదంతం పై నిజనిర్ధారణ చేసుకునేందుకే పర్యటించినట్లు వారు తెలిపారు. జరిగిన హత్యపై పలువురు స్థానికులను , రాజలింగమూర్తి భార్యను కలిసి వివరాలు సేకరించుకున్నట్లు పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తగా ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములపై రాజ లింగమూర్తి పోరాటం సాగించాడు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై కోర్టులో కేసు వేసి విచారణకు ముందు రోజే హత్యకు గురి కావడం ఆలోచించాల్సిన విషయం. ఎఫ్ఐఆర్లో మృతిని భార్య ఇచ్చిన సమాచారం కాకుండా పోలీసులు వేరే సమాచారాన్ని నమోదు చేయడం, హత్య జరిగిన వెంటనే మృతదేహాన్ని ఆ స్థలం నుంచి తరలించడంలో పోలీసుల అత్యుత్సాహం కూడా అనుమానలకు తావిస్తోంది. న్యాయ నిర్ధారణ చేసే హక్కు పోలీసులకు లేదు. కేసుతో ఎవరెవరికి సంబంధం ఉందో తెలియాల్సి ఉంది. జరిగిన హత్యపై సిబిసిఐడిచే విచారణ జరిపించాలి. కేసును బలహీనపరిచే విధంగా పోలీసులు ప్రవర్తించిన, హంతకులు ప్రవర్తించిన అది మరొక నేరంగా పరిగణించాలి. కేసును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిబిసిఐడి కి అప్పగించి బాధితులకు న్యాయం జరిపించాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు పలువురు నేతలు ఉన్నారు.

## అక్రమ కేసుల కొట్టివేత

*భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 2014 వ సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి మాదిగల పట్ల జరుగుతున్న వివక్షత పై అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డికి మెమోరండం ఇవ్వడానికి వెళితే ఎమ్మార్పీఎస్ పట్ల దురుసుగా ప్రవర్తించి తప్పుడు ధోరణితో అన్యాక్రాంతంగా కేసులు పెట్టి ఎమ్మార్పీఎస్ నాయకత్వం పై మాదిగల పట్ల వివక్షత ఉన్నది నిజమే అని టిఆర్ఎస్ నిరూపించుకున్నది . నాటి నుండి నేటి వరకు అట్టి కేసు పట్ల బాధ్యత తీసుకొని మాదిగల పట్ల ప్రేమతో ఉద్యమం పైన ఉన్న అభిమానంతో మాపై ఉన్న నమ్మకంతో మా దగ్గర ఎలాంటి పైసా కూడా తీసుకోకుండా మమ్మల్ని అక్రమ కేసుల నుండి కాపాడాలని కంకణ బద్ధులై పనిచేస్తున్న భూపాలపల్లి పట్టణానికి చెందిన లాయర్ చిరంజీవి ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ పక్షాన పోరాడి కేసును కొట్టి వేయించడం జరిగిందని తెలిపారు. అప్పుడు కేసులు అయినటువంటి ఉద్యమకారులు అంబాల చంద్రమోళి మాదిగ, పురుషోత్తం నారాయణ మాదిగ, నోముల శ్రీనివాస్ మాదిగ, అంతడుపుల చందర్ మాదిగ, బట్టు విజయ్ మాదిగ, శిలపాక హరీష్ మాదిగ, మేకల రమేష్ మాదిగ, చిరుపంగ చంటి మాదిగ, ఒంటెరి బిక్షపతి మాదిగలపై కేసులు కాగ, ఈ మేరకు శుక్రవారం పేషీకీ హాజరయ్యారు. శుక్రవారం అడ్వకేట్ కేరవేణి చిరంజీవి కేసు విచారిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజ సంక్షేమం పట్టణి రేవంత్ సర్కార్

**- ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి**

*నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*




తెలంగాణలో ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఎంసిపిఐ(యు) పార్టీ చేపట్టిన తహసీల్దార్ కార్యాలయముందు ఆందోళనలో భాగంగా నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి ఎంఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలు ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్రంపై చూపిన బడ్జెట్లో వివక్షపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి డిల్లీకి తీసుకెవెళ్లిలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలను గట్టెంకించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకుడు కలకోట్ల యాదగిరి, గుర్రం రవి, గొర్రె సామ్యేల్, పెండ్యాల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ ఆకమణ దారులపై చర్యలు తీసుకోవాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

పట్టణంలోని ద్వారకపేట గ్రామ ప్రజలు ఎంవిఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర గల కాలువ ఆక్రమునకు గురి కావడం జరిగిన విషయమై 17వ వార్డు ఎస్సీ కాలనీ సంబంధించిన ఇండ్లు కాలువ వరద గురికావద్దని కాలువకు ఆక్రమణకు కారకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలువ మీద గల పైప్‌లైన్లను తీసివేసి మాకు ఇలాంటి ముంపుకు గురికాకుండా చూడాలని ఆర్డీవోకి, ఎంఆర్వోకు విన్నవించుకున్నారు. సకాలంలో చర్యలు తీసుకొని ముంపు ప్రాంతానికి గురికాకుండా చూస్తామని కబ్జాకు గురి చేసిన వారిపై తగు చర్యలు తీసుకుండామని తెలిపారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో 17వ వార్డు ప్రజలు వేల్పుల మల్లయ్య, వేల్పుల శ్రీనివాస్, వేల్పుల భాస్కర్, పొన్నాల వీరస్వామి, పొన్నాల ఎల్లస్వామి, ఇస్త్రాం, బాబు, చింత సాంబయ్య, ఓరుగంటి నాగరాజు, ఆవుల వెంకట నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## అప్పలరావుపేటలో ఘనంగా సైన్స్ దినోత్సవం

*నెక్కొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ డేని పురస్కరించుకొని విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహిత సర్ సివి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రవీందర్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్ గీత తదితరులు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు వర్కింగ్ మోడల్స్, ఎగ్జిబీట్లను ప్రదర్శించారు. పాఠశాల ప్రయోగశాలలో ఉన్న పరికరాలను ప్రదర్శించి సమాచార విద్యార్లుకు వాటి ఉపయోగాలను వివరించారు. మానవ శరీరంలో వివిధ అవయవాల పనితీరును వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన మోడల్స్ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, భూలక్ష్మి, యాకయ్య, దయాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రణాళిక బద్ధంగా పాఠశాలలను నిర్వహించాలి!

**సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య. కే.సత్యనారాయణ రెడ్డి**

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి28:*

హనుమకొండ జిల్లా శీశీది పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓరియన్టేషన్ సందర్భంగా పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఏమరుపాటు వహించకుండా ప్రతి విషయంలో సూచించిన విధంగా కట్టుదిట్టంగా



నిర్వహించి ఎటువంటి అవకతవకలు లేకుండా పరీక్షలను విజయవంతం చేయాలని కోరారు.పాఠశాల విద్యాశాఖ ద్వారా నిర్వహింపబడుతున్న అన్ని కార్యక్రమాల నిర్వహణను ప్రణాళికాబద్ధంగా నిర్వహించుటకై ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు బోధనాపరమైన మెలకువలను ఉపాధ్యాయులు తమ బోధనలో మేలవించి విద్యార్థుల సామర్థ్యాల అభివృద్ధికి కృషి చేసేటట్లు సమీక్షలు క్రమంగా నిర్వహించాలని అన్నారు. అలాగే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సి.వి రామన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి వారు అందించిన విజ్ఞాన శాస్త్ర వార్షిక కేలండర్ ను పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు మల్టీ జోన్ I. కె. సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి వాసంతి, ఏ సి జి భువనేశ్వరి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి లతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామా రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడికొండ ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి ,ప్రభుత్వ అభ్యాసానొన్నత పాఠశాల ఇన్చార్జి జగన్నాథం, వివిధ మండలాల ఎం.ఇ.వోలు, ప్రధానోపాధ్యాయులు,స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శ్రీ మహాత్మా హైస్కూలో జాతీయ సైన్స్ ఫెర్ సంబరాలు

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 28*

జాతీయ సైన్స్ దినోత్సవం నాడు శ్రీ మహాత్మా హైస్కూల్లో పాఠశాల స్థాయి సైన్స ఫైర్ నిర్వహించడం జరిగింది ఈ సైన్స్ఫెర్లో విద్యార్దులు చాలా



రకాల ఎగ్జిబిట్ లు ప్రదాశ్రిచడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరికొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ కోణంలో ఆలోచించి దేశ ప్రగతికి తోడ్పడలన్నారు విద్యార్థులు శాస్త్రీయ సాంకేతిక రంగాలలో ముందూఉండలన్నారు నిత్యజీవితంలో సైన్స్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు సైన్స్ వల్ల పనులు ఎంతో సులువుగా జరుగుతున్నాయి విద్ద్యరులు శాస్తవేత్తలూగ్గా ఏదా గలన్నారు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు దేశాభివృద్ధిలో సైన్స్ పాత్ర ఎంతో కీలకమన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మెన్ కుంట సరిత రమేష్ వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ ఇన్చార్జి కిరణ్ సైన్స్యూఉపాధ్యయులు సరిత దయాకర్ .సరళ .లావణ్య.విద్యార్థులు పాల్గొన్నారు.

## లహరి పబ్లిక్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 28*

పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచడం , విద్యాసంస్థల ప్రథమ కర్తవ్యమని ,లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తి కరస్పాండెంట్ శ్రీ తంగెళ్ళ రవిచంద్ర గారు సూచించారు . లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తిలో శుక్రవారం జ్యోతి ప్రజ్వలన జరిపి, జాతీయ సైన్స్ దినోత్సవంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్ సి వి రామన్ సైన్స్ విభాగంలో చేసిన అమోఘమైన సేవలను కొనియాడారు. ఈనాటికి వైజ్ఞానిక



రంగంలో భారతదేశం గర్వించదగ్గ స్థాయిలో ఉందని చెప్పారు. ఆరో తరగతి నుండి ఆయేస, నిధి శ్రీ, వరుణులు ,గ్లాస్ ఎక్స్ పరిమెంట్ ను, అక్షిత రాజేశ్వరిలు సేవ్ వాటర్ ప్రయోగం ను,5వ తరగతి నుండి నక్షత్ర కిడ్నీ ప్రయోగం ను,దివ్య, అక్షయ, సహస్రలు ,వాటర్ సైకిల్ ప్రయోగంను, 4వ తరగతి నుండిసంక్షిత్ ఓలా కానో కృత్యం ను,సాద్విన్, రుత్విక్ ,ఫ్యాన్ ప్రయోగం ను ,నవ్య, ఐశ్వర్య ,కీర్తి ,వాటర్ ప్రయోగంను అమృత ,సింధూజలు, సైన్స్ ఆర్గాన్ కృత్యంను మూడవ తరగతి నుండి హర్షవర్ధన్ నాయక్, ఇల్లు ప్రయోగంను త్రిపురేశ్వరీ గ్లోబు కృత్యంను, నందిని ,సహస్ర ,సుశాంతులు, చంద్రుడు నక్షత్రాలు ఎక్స్ పరిమెంట్ ను, అనుప్రియ, రీసెంట్ మూన్ ప్రయోగాలను ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తంగేళ్ల రవిచంద్ర గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి తంగెళ్ళ ఉమాదేవి గారు, ఉపాధ్యాయినీలు సబితా, అనురాధ, అన్నపూర్ణ, స్వర్ణలత, భాగ్యలక్ష్మి, జ్యోతి ,స్వాతి, శ్వేత, పూజ ,స్రవంతి ,జరీనా, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ ల ఖరారులో ఆశావహులకు నిరాశే?

### స్థానికంపై సందిగ్ధం పల్లెల్లో తర్జనభర్జన

*(ప్రభాతవార్త పరకాల)*

స్థానిక ఎన్నికల విషయమై పరకాల ప్రాంత పల్లెల్లో తర్జనభర్జన కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి చేపట్టిన బిసి కులగణనతో సందిగ్ద పరిస్థితులు నెలకొన్నాయి. రిజర్వేషన్ ల ఖరారే తరువాయి, ఆశావహులెందరో నిరీక్షిస్తున్నారు. తమ గ్రామ పంచాయతీలో బిసిలా, ఎస్సీలా, ఎస్టీలా, ఓసిలా ఎవరు ఎంతమంది ఆశావహులు తమకు తామె సర్వేలు నిర్వహించుకుంటున్నారని సమాచారం. ఒకవేళ మహిళా రిజర్వేషన్ అయితే తమ అనుయాయులను ఎన్నికల బరిలో దింపేందుకు సైతం ఎదురు చూస్తున్నారు. పరకాల ప్రాంతంలో, రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ మరణాంతరం తిరిగి అధికారం చేపట్టిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో తమ ఉనికిని ప్రతిష్టాపించుకోవాలనే లక్ష్యంతో ఉందని విశదమవుతున్నది. పల్లె పంచాయతీలను హస్తగతం చేసుకుంటే తిరిగి కాంగ్రెస్ కు అవకాశం ఉంటుందని భావిస్తోంది. ఏకగ్రీవానికి నోటా తో పోటీ అని ఎన్నికల సంఘం నిబంధన పెట్టడం హర్షనీయం. బెదిరించి ఏకగ్రీవాలు చేసిన ఘనకీర్తి పరకాల ప్రాంతానికే తొలుత దక్కిందని ఈ ఓటర్లు ఆ నేతపై నిప్పులు చెరుగుతున్నారు. ఎన్నికల సంఘం తీసుకున్న ఆ నిర్ణయం పట్ల ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమ ప్రాథమిక హక్కు ఓటు అంటున్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేపట్టాలి

### పరకాల ఏసీపీ సతిష్ బాబుపరకాల

*జనవరి 28 (ప్రభాత వార్త )*

పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం చేపట్టాలని పరకాల ఏసిపి సతీష్ బాబు అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఫిర్యాదు దారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ లో రికార్డలను తనిఖీ చేసి కానిస్టేబుల్ ల పని తిరును పరిశీలించారు.వచ్చిన ఫిర్యాదుల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేపట్టాలని ఆదికారులకు సూచించారు. ఈ తనిఖీ ల్లో ఆత్మకూరు ఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అలవాటుతో చిత్తు

**మత్తులో తూగుతున్న మైనర్లు యువత**

**గ్రామాల్లో పెరిగిన వింత ధోరణి**

**గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల ఆవరణలో మద్యం దుకాణాలు**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

*(పరకాల ప్రభాత వార్త )*

గ్రామీణ ప్రాంతాల్లో మద్యం మత్తు గప్పుమంటుంది. విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉండడంతో యథేచ్ఛగా మందుబాబులు తాగి తూగుతున్నారు. ఇందులో మైనర్లు సైతం అధికంగా ఉండడంతో ప్రస్తుతం కలవర పాటుకు గురి చేస్తుంది, ఆధునిక భారతంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంతో పాటు వింత పోకడాల మాయాజాలం దర్శనమిస్తున్నాయి. వయసుతో సంబంధం లేకుండా మద్యాన్ని ఆస్వాదించే ధోరణి ఎక్కువైంది. ఫలితంగా క్రైమ్ రేట్ సైతం అధిక స్థాయిలో పెరుగుతుంది. డబ్బులు ఇవ్వలేదని ఒకరు భోజనం బాలేదని మరొకరు చిన్నచిన్న తగాదాలతో దాడులకు తెగబడుతున్న ఉదంతాలు అనేకం. గ్రామాల్లో సాక్షాత్కరించుతున్నాయి.విపరీతంగా షాపులు వాస్తవానికి మైనర్లకు మద్యం అమ్మడం సరఫరా చేయడం నేరం అమ్మకం దారులకు వయసుపై అనుమానం వస్తే ఏదైనా రుజువు చూపాలని అడగాలి మద్యం దుకాణదారులకు గిరాకీ పెరగాలని ఉద్దేశంతో ఎవరు వచ్చినా విక్రయిస్తున్నారు, చిన్న వయస్సులో అలవాటు పడి క్రమంగా బానిసలవుతున్నారు. మైనర్ లో నుంచి యువత వరకు మద్యం తాగడం సాధారణమైపోయింది, ప్రతి ఊరిలో బెల్ట్ షాపులు మండల కేంద్రాల్లో ఎక్కడ పడితే అక్కడ వైన్ షాపులు ఉంటున్నాయి. అమ్మకాలు పెంచుకోవడానికి మద్యం దుకాణదారులు సిండికేట్ గా మారి పల్లెల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. దీంతో ఎక్కువగా తాగి రోడ్డు ప్రమాదాలు, ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. లెక్కలేనన్ని బెల్ట్ షాపులు పరకాల పట్టణంలో మద్యం దుకాణాలు ఉండడంతో గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి, ప్రభుత్వ దవాఖానలు, ప్రభుత్వ పాఠశాలలో దగ్గర కొనసాగుతుండడంతో మహిళలు విద్యార్థులు భయబ్రాంతులకు గురవుతున్నారు. పల్లెలు లెక్కలేనన్ని బెల్ట్ షాపులో నిర్వహిస్తుండడంతో మద్యం దొరకడంతో యువత మద్యానికి బానిసవుతున్నారు.నేరాలకు ఆస్కారం స్నేహితులతో సరదాగా అల వాటైన మద్యం క్రమంగా రోజువారి వ్యసనంగా మారుతుంది. దీంతో తాగడానికి డబ్బులు లేకపోవడంతో కుటుంబ సభ్యులకు ఒత్తిడి చేయడం ఘర్షణ చేయడం సర్వసాధారణమైనది, ఈ క్రమంలో దొంగతనాలు చోరీలు, దోపిడీలు, చోటు చేసుకుంటున్నాయి, పరకాల డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు మద్యపానం ఒక ప్రధాన కారణం చిన్న వయసులో మద్యం, గుట్కా అలవాటు పడి జీవితాలకు నాశనం చేసుకుంటున్నారు. విచ్చలవిడిగా మద్యాన్ని అడ్డుకట్టు వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## శాయంపేట ఎంజెపి రెసిడెన్షియల్లో జాతీయ సైన్స్ఫేర్.

*శాయంపేట,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సైన్స్ఫేర్లో విద్యార్దులు చాలా రకాల ఎగ్జిబిట్ లు ప్రదర్శించారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ రేవతి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ కోణంలో ఆలోచించి దేశ ప్రగతికి తోడ్పడలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ సాంకేతిక రంగాలలో ముందుండాలని పేర్కొన్నారు. నిత్యజీవితంలో సైన్స్ ఎంతో ఉపయోగ పడుతుంద ఆకాంక్షించారు. సైన్స్ వల్ల పనులు ఎంతో సులువుగా జరుగుతున్నాయని, విద్ధ్యరులు శాస్తవేత్తలూగ్గా ఏదగాలని సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశాభివృద్ధిలో సైన్స్ పాత్ర ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ సుభాష్ చంద్ర, డిడబ్ల్యూ రవీందర్, సైన్స్ ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, వేరునిక శ్రీలత, స్రవంతి కృష్ణమూర్తి,శివశంకర్ పాల్గొన్నారు.



## మీట్ ద సైంటిస్ట్ ప్రొఫెసర్ డి కాశీనాథ్!

*ప్రభాత వార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి 28 :*

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్ కెమిస్ట్రీ శాఖ అధిపతి ప్రొఫెసర్ డి. కాశీనాథ్ ఆధ్వర్యంలో నిత్యజీవితంలో సామాన్య శాస్త్ర పాత్ర మరియు మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పందన ఛారిటబుల్ ట్రస్ట్ స్కూల్, హనుమకొండ విద్యార్థులతో నేషనల్



ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( వి.గి) వరంగల్, ఎంఎస్సి కెమిస్ట్రీ విద్యార్థుల ఇంటరాక్షన్.... జరిపి పాఠశాల విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేశారు.

# బంజారాల ఆరాధ్య దైవం - సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

### పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీత క్క

**ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ప్రగతికాలనీలోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి ప్రాంగణం యందు మహా భోగ్ భండారో కార్యక్రమం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ లంబాడిల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగలా జరుపు కొంటారు. గిరిజనులకు దశదిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్ర చెబుతుందని తెలిపారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసి మత్తు, ధూమపానం, మద్యపానం, మూడనమ్మకాలు, జంతుబలులకు దూరంగా ఉండాలని బంజారా జాతి బిడ్డలకే కాకుండా యావత్ ప్రపంచానికి ప్రబోధం చేశాడు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు. బంజారా జాతి బిడ్డలు తమ జీవన విధానంలో వ్యాపార నిమిత్తం యుద్ధ సామాగ్రిలు, ముడి సరకులు తరలించడం కోసం స్థిర నివాసం లేకుండా దేశ వ్యాప్తంగా సంచార జీవనం సాగిస్తూ ఉండే క్రమంలో బ్రిటీష్ పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. ఇలాంటి అంధకార పరిస్థితులు ఎదుర్కుంటున్న సమయంలో అనేక సంస్కరణలు చేసి జాతిని జాగృతం చేయడంలో వారి అభివృద్ధికి బాటలు వేషిన గొప్ప మహోన్నతుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారు. ములుగు జిల్లా పాలనాధికారి దివాకర టీఎస్ గారు బంజారా జాతి బిడ్డలు జీవనం కొనసాగించే తండాల్లో వారి జీవనం అస్తవ్యస్తంగా అవుతున్న సందర్భంలో తండాలలోని ప్రజలందరు కలిసి తమను ఐక్యం చేయుటకు అందరినీ ఒక్క తాటి మీద తీసుకోనిరావడానికి ఒక మహనుబావున్ని జన్మించే విధంగా వరం ఇవ్వమని సాతి భవానిని వేడుకుంటారు. వారి యొక్క కోరికను నెరవేర్చుకోడానికి సంతానం లేక తపస్సు చేస్తున్నట్టు భీమా నాయక్, ధర్మణి బాయి పుణ్య దంపతులకు సాత్ భవాని వరం ఇవ్వడంతో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మించడం జరిగింది. 1739 ఫిబ్రవరి 15 న ఆంధ్ర ప్రదేశ్



రాష్ట్రములోని అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీనాయక్ తండాలో రామావత్ గోత్రంలో భీమా నాయక్ ధర్మణి బాయి పుణ్య దంపతులకు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మించారు. సేవాలాల్ మహారాజ్ పెరిగి పెద్దయిన తర్వాత మేరామ్మయాడి (జగదంబా)మాత ప్రత్యక్షం అవ్వడం జరిగింది. అమ్మవారి అనుగ్రహంతో శక్తి మహిమలు ప్రసాదిస్తూ సేవాలాల్ మహారాజ్ జీవించాడు. భానోత్ రవిచందర్ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గారు మాట్లాడుతూ సేవాలాల్ అనేక అద్భుతమైన మహిమలు ప్రసాదించ డానికి అనేక కథనాలు ఉన్నాయి. అందులో కొంతమంది చనిపోయిన వ్యక్తులను మూడు నెలల తర్వాత బతికించడం, విషం కలిపిన తీపి వంటకాలను నిర్వీర్యం చేయడం, ఒక ముంత బియ్యముతో 100 మందికి భోజనం పెట్టడం, పొర్లుతున్న వాగు యొక్క నీటి ప్రవాహాన్ని ఆపి తండ ప్రజల జంతువులను దాటించడం, సేవాలాల్ మహారాజ్ ను అపకీర్తి చెయ్యాలని కుట్రలు పన్నినా వారి యొక్క ఆద్యాత్మిక ఆలోచనలను పటాపంచలు చేయడం ఇలా ఆయన ప్రదర్శించిన మహిమలు అనేకం ఉన్నాయి. పోరిక గోవింద్ నాయక్ మాజీ గ్రంధాలయసంస్థ చైర్మన్ గారు మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ను భారత దేశంలోని దాదాపు 20 కోట్ల బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారు. బంజారాలు రాజపుత్రుల్లాంటి వారని చరిత్ర కారుడు కల్నల్ టాడ్ పేర్కొన్నారంటే వారెంత దృఢకాయులో అర్థం అవుతుంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచ వ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతోంది. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న బంజారాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన వెంటనే దేశంలోనే సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించిన తొలి రాష్ట్రము తెలంగాణ. ఆ తరవాత కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు కూడా అధికారికంగా ఈ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భూక్య జంపన్న గారు మాటాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా మా తండాలను మేమే పరిపాలించుకోడానికి అవకాశం కల్పించ డమే కాకుండా తండలోని ప్రజలకు రాజకీయ చైతన్యం కల్పించడం గొప్ప విషయం. ఇంతటి గొప్ప మహోన్నతున్ని ఆలోచనలన్నీ భావి భారత పౌరులకు తెలిసి విధంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క 286వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చడంతో పాటు దేశ వ్యాప్తంగా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని యావత్ బంజారా సమాజం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు పోరిక సర్వణ్ కుమార్, పోరిక జయరాం, కోశాధికారి జరుపుల బాలు, బాల బ్రహ్మచారి కిషన్ మహరాజ్, ఆర్గనైజింగ్ సభ్యులు పోరిక రఘురాం, అంగోత్ రాజు, అజ్మీర తిరుమల్ సింగ్, మూడ్ కసన్ సింగ్, లావుడ్యి రమేష్, గుగులోత్ తిరుపతి, అజ్మీర రాజు ప్రచార కార్యదర్శులు పోరిక రాహుల్ నాయక్, కుమార్ పాడ్య, పోరిక అనంతరాం, మోహన్, జ్యోతి, విజయ్ రాం నాయక్, హట్కర్ సమ్మయ్య, జగన్, సీతారా నాయక్, వినయ్, పాడ్య రవి, చందూలాల్, రాజ్ కుమార్, నర్సింహా, సర్దార్, బాలాజీ, గోర్ షిక్వాడి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త, ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్నది వేసవికాలం అయినందున ప్రజలు సెలవులపై వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున సురక్షితమైన చర్యలు తీసుకొనే విధంగా ప్రజలలో అవగాహన తీసుకురావాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా



తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించ డానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. ఈ నెల 12 నుండి 16 మధ్య జరిగిన మినీ మేడారం జాతర సందర్భంగా బందోబస్తును విజయవంతం చేసిన ప్రతి అధికారికి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలకు తావు లేకుండా విధులు నిర్వహించిన సిసిఎస్ సిబ్బందిని, అధికారులను అభినందించారు. 26.02.2025 నాడు మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని మండలాలలోని శివాలయాల వద్ద ఏర్పాటుచేసిన బందోబస్తులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా బందోబస్తు నిర్వహించిన ప్రతి అధికారికి అభినందనలు తెలియజేశారు. 27.02.2025 నాడు జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల



విధులలో పాల్గొన్న ప్రతి సిబ్బందిని కూడా అభినందించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు సజావుగా నిర్వహించారని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓ ఎస్ డి గీతే మహేష్ బాబా సాహెబ్ ఐపీఎస్, ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్ , డి సి ఆర్ డి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ అజయ్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ రమేశ్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సీఐ ములుగు శంకర్, సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డి సి ఆర్ బి ఎస్సై జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యుత్ ఉద్యోగులకు టూలికిట్లు సేఫ్టీ కిట్లు పంపిణీ

### ఉద్యోగుల భద్రతకే సేఫ్టీ కిట్లు
### ములుగు విద్యుత్ డి ఈ పులుసం నాగేశ్వరరావు



**ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ములుగు సెక్షన్ మరియు మల్లంపల్లి సెక్షన్ ఖేత్రస్థాయి విద్యుత్ ఉద్యోగులకు టూల్ కిట్లు మరియు సేఫ్టీ కిట్లు ములుగు డి ఈ శ్రీ పులుసం నాగేశ్వరావు గారి అధ్యరంలో డివిజన్ ఆఫీస్ ములుగు యందు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ సిఎండి గారి ఆదేశానుసారం విద్యుత్తు ఉద్యోగుల భద్రతా ప్రమాణాలను మెరుగు పరచడానికి టూల్ కిట్లు అందజేయయడం జరిగిందని ప్రతి లైనులో పనిచేసే ప్రతి సిబ్బంది భద్రతా ప్రమాణాలు పాటించాలని మరియు వేసవిలో నిరంత విద్యుత్తు వినియోగ దారులకు అందజేయాలని ఈ సందర్భంగా ఉద్యోగులను ఆదేశించడమైనది. ఈకార్యక్రమంలో ఏ డి ఈ శ్రీ వేణుగోపాల్ గారు , మరియు ములుగు ఏ ఈ శ్రీ బానోతు రవి గారు మరియు ములుగు, మల్లంపల్లి ఖేత్రస్థాయి విద్యుత్తు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పసరా ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవా



ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త, భారతరత్న సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ ప్రపంచం వ్యాప్తంగా అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం పసర ఉన్నత పాఠశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ దినోత్సవం లో సుమారు 50 వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇందులో మానవుని లోని వివిధ వ్యవస్థలు పనిచేసే విధానం, రకరకాల యంత్రాలు అత్యంత చౌకగా నిర్వహించుకునే విధానంతో పాటు, వృధాగా పడి ఉండే అనేక వస్తువులను ఉపయోగంలోకి తెచ్చి ఎన్నో రకాల పరికరాలను విద్యార్థులు తమదైన శైలిలో తయారు చేసి ప్రదర్శించడం అబ్బురపరిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వన్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ సర్ సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని శాస్త్ర సాంకేతిక రంగాల వైపు దృష్టి సారించి కొత్త కొత్త ఆవిష్కరణలు చేసే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సైన్స్ ఉపాధ్యాయులు జ్యోతి, నరేందర్, రవి కులశేఖర్ ఈ కార్యక్రమంలో కల్పనలో కృషి చేయగా ఉపాధ్యాయులు షేక్ హాజీ నూరానీ, జయశ్రీ, ఝాన్సీ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు మెడల్స్ అందించారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, రామరాజు, కనకయ్య, రాజయ్య, వెంకటేష్, శారద లు పాల్గొన్నారు

# మిర్చి క్వింటాలుకు 25000 చెల్లించాలి



సిపిఎం డిమాండ్.

**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండలం లోని రామన్నగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర బృందం మిర్చి కల్లాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి క్రిష్ణ రెడ్డి, జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మరియు జిల్లా నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ, జిల్లాలో మిర్చి 25 వేల ఎకరాలలో సాగు అవుతున్నదని గత రెండు సంవత్సరాలు నుండి మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రధానంగా మిర్చి రైతులు ఒక ఎకరాకు కవులు పేరుతో 30 నుండి 50 వేల రూపాయలు కౌలుకు తీసుకొని దాదాపు ఎకరాకు రెండు లక్షల రూపాయలు పైన పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే ఈరోజు ఒక్కరిద్దరు రైతులకు మాత్రమే గరిష్టంగా 20 కింటాలు వస్తుందని 15 క్వింటాలకు దిగుబడి దాటే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మిర్చి వరంగల్, ఖమ్మం మార్కెట్లో క్వింటాలకు 12వేలు, 13000 మించి ధర పలకట్లేదని ఈ పరిస్థితి ఉంటే రైతులు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడి ఆత్మహత్య లు చేసుకోవలసి వస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో రైతులకు మద్దతు ధర చట్టం తేవాలని రైతు సంఘాలు పేర్కొన్న చట్టాన్ని అమలు చేయలేదని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రేట్లు అదనంగా మద్దతు ధర ఉండాలని పేర్కొన్న అది అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిర్చి ధర విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ప్రభుత్వ కొనుగోలు సంస్థలైన మార్కెఫెడ్, నాఫెడ్ ద్వారా క్వింటాలుకు 25 వేల రూపాయలు ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏటూరునాగారం కేంద్రం గా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చెయ్యాలి అని అయన డిమాండ్ చేసారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో జిల్లాలో మిర్చి రైతులు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, బిరెడ్డి సాంబ శివ సిపిఎం జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మ వెంకట్ రెడ్డి, ఎండి దావూద్, పొదిల్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి గఫూర్ పాషా, తీగల ఆగిరెడ్డి, జగటి చిన్న, తోకల రవి, ధనుష్, బాలు రైతులు బండారి నరసింహులు, నూతక్కి రాంబాబు, గుండపు నాగులు, ఇర్సవడ్ల భాస్కర్, బండారి రంజిత్, గార రామారావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు మాస్ వార్నింగ్, తనను పార్టీని బదనాం చేస్తే చర్యలు.



నాయకుల వసూళ్లపై సూర్య ఆరా?

అధికారులకు, విలేకరులకు హెచ్చరిక.

**మంగపేట ఫిబ్రవరి28, ప్రభాతవార్త.** డబ్బు కోసం పార్టీ పేరు, తన పేరు వాడుతున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు యువజన నాయకులు, మంత్రి కుమారుడు దనసరి సూర్య. మంగపేట మండలంలోని దోమెడ గ్రామం లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యానాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లడుతూ మండలం లోని గ్రామాల అభివృద్ధికి దోహదపడే ఇసుక క్వారీల నుండి లబ్ధి పొందాలని కొంత మంది స్థానిక నేతలు స్వార్థ పూరితంగా చేస్తున్న వసూళ్ల పర్వంపై మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య ఆరా తీసి ఆ నాయకులను తీవ్రంగా హెచ్చరించారు కొంత మంది చోటా మోటా నాయకులు కాంగ్రెస్ పార్టీ పేరు తన పేరు చెప్పి జిల్లా లోని పలు మండలాల్లో ఉన్న ఇసుక ర్యాంప్ లలో డబ్బులు వసూలు చేస్తున్నారని పార్టీ కార్యకర్తల నుండి అందిన సమాచారం మేరకు సూర్య ఇసుక క్వారీలు ఉన్న గ్రామాల ప్రజలను కలుసుకుని వసూళ్లకు పాల్పడుతున్న వారిని గుర్తించే పనిలో ఉన్నట్లు సమాచారం. అందులో భాగంగానే పలు గ్రామాల ప్రజల నుండి అందిన పిలుపు మేరకు ప్రజలతో సమావేశమైన పలు అంశాలపై చర్చించినట్లు స్థానిక ప్రజలు మరియు కొంత మంది కాంగ్రెస్ద్ నాయకులను హెచ్చరించారు. ప్రజలతో మమేకమై వారి అభిప్రాయా సేకరణ చేశారు స్థానిక ప్రజలు చెప్పిన విషయాలను బట్టి ఇసుక ర్యాంప్ లల్లో జరిగే అవకతవకల గురించి తెలుసుకుని అట్టి అంశాలను అదిష్టానానికి మంత్రి సీతక్కకు తెలియజేసినట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇసుక క్వారీల కి సంబంధించి అంతిమంగా గ్రామినాభివృద్ధి జరిగేలా చూడడమే తన బాధ్యత అని ఆయా గ్రామాల ప్రజలకు మాటిచ్చినట్లు తెలుస్తుంది. ఇసుక క్వారీలు ఉన్న గ్రామాల ప్రజలంతా ఒక్కటిగా మెలగాలని ఒకే నెంబర్ క్వారిపై ఇద్దరు ముగ్గురు గ్రూపులుగా ఏర్పడి పోటీతత్వం పోకూడదని పార్టిలకు అతీతంగ అందరు కలిసి కూర్చుని మాట్లాడుకుని ఎకాభిప్రాయం పైన ఉండి ప్రజలు ఆర్థికంగా ఎదుగుతూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు .ఇసుక క్వారీల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారికి స్థానికంగా ఉన్న కొంత మంది అధికారులు, మీడియా వాళ్ళు కూడా సహాకరిస్తున్నట్లు తెలిసిందని సూర్య ఘాటుగా పేర్కొన్నారు. ఇసుక కాంట్రాక్టర్లుకూడా తమ లాభార్జనే కాకుండా ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా స్థానిక గ్రామాల అభివృద్ధికి సహాయపడాలని తెలపడంతో పాటు ఇసుక ర్యాంపులకు క్వారీలకు సంబంధించి పార్టీ పేరుని గాని సీతక్క పేరుని గానీ తన పేరు గాని వాడుకుని తప్పుడు వ్యవహారాలు చేసే వారు ఎవరైనా వస్తె తనకు సమాచారం ఇవ్వమని కోరారు పార్టీ పేరు తన పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని సూర్య హెచ్చరించారు ఎవరైనా అలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు పార్టీ పేరు చెప్పి అక్రమాలకు పాల్పడిన వారికి అధిష్టానం చేతిలో శిక్ష తప్పదని ఈ విషయంలో ఆఖరికి తాను తప్పు చేసినట్లు నిరూపించిన ప్రజా వేదికగా శిక్ష అనుభవిస్తా అని సూర్య పేర్కొన్నారు . చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకోవడమే గాక పార్టీని జిల్లా నాయకత్వాన్ని అప్రతిష్ట పాలు చేసిన ఆ నేతలు ఎవరని తెలుసుకుని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ అధిష్ఠానం కేటాయించాలి

గోవిందరావుపేట ప్రభాతవార్త

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కి బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ అధిష్టానం కేటాయించాలని, శుక్రవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి ఇవ్వాలని అధిష్టానం ఇవ్వాలని ఆయన అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు .ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తీ అశోక్ అని, వారు సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగిన వ్యక్తి అశోక్ ,ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తీ అన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తలకు అండగా ఉన్న వారు మన అశోక్,ములుగు నియోజకవర్గన్ని అభివృద్ధి క్రమంలో నడిపించే నాయకురాలు రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి అండగా నిలపడి వారికి నిత్యవసర వస్తువులు అందిస్తు,ప్రజలను కార్యకర్తలను కంటికి రెప్పల కాపుడుకుంటూ వస్తున్న వ్యక్తి అశోక్ అని వారికి బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, గొంధి కిరణ్,మండల యూత్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్,మండల యూత్ కాంగ్రెస్ వార్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, పస్ర గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, మరియు యువజన నాయకులు జాక్కి వికాస్ రాజ్, గుండే రమేష్ ,మణి చందు,మాజీ వర్డ్ మెంబర్ చెరుకు సురేష్ మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు ...







## డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..

(విద్యా శాస్త్ర సాంకేతిక రంగాల ప్రోత్సాహమే అభివృద్ధికి మార్గం).



**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ డి నవీన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ సివి రామన్ భౌతికశాస్త్ర రంగంలో ప్రపంచానికి ఒక క్రొత్త మార్గమును సూచించారని కొనియాడారు. అనంతరం భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి నవీన్ మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ను కనుక్కొని భౌతిక శాస్త్ర సాంకేతిక రంగంలో గొప్ప పరివర్తన తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా వరంగల్ నుండి విచ్చేసిన శ్రీ వెంగల్ రెడ్డి (భౌతిక శాస్త్ర రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్) ప్రసంగిస్తూ ఈనాడు ప్రపంచంలో సైన్సు ప్రతి రంగంలో కీలకపాత్ర పోషిస్తుందని, సైన్స్ లేకుండా మానవ మనగడ కష్టతరం అవుతుందని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి శాస్త్రీయ విషయాల పట్ల మక్కువ పెంచుకోవాలని అప్పుడే విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా మారతారని పేర్కొన్నారు. అలాగే పరిపాలకులు విద్యాశాస్త్ర సాంకేతిక రంగాల వైపు ప్రోత్సహిస్తే దేశం పురోగమిస్తుందని అప్పుడే సమాజంలో నెలకొన్న మూఢవిశ్వాసాలు ఈ సమాజం నుండి దూరమై అభివృద్ధి సాధ్యమవుతుందని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, భాస్కర్, మున్ని, భావన, జీవవేణి, శేఖర్, అభిలాష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు అమర్చి మనషులకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

: పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** చెరువులలో చేపల కోసం, పంట పొలాలలో అడవులలో వన్య ప్రాణుల ను, జంతువుల కోసం, విద్యుత్ తీగలు అమర్చి మనుషులకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు. మండలంలోని దుంపెల్లి గూడెం, రంగాపూర్ గ్రామాలలో పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీ చేసి, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, చెరువులలో, కుంటలలో, ఎండలకు ఎండిపోతున్న మడుగులలో, చేపలు పట్టేటప్పుడు నీటిలో విద్యుత్ వైర్లు పెట్టకూడదు అని, కొందరు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం మరియు మరి కొంతమంది వన్యప్రాణులను వేటాడుట కొరకు విద్యుత్ తీగలు ఉచ్చులు అమరుస్తున్నారు. తెలియక అటు వెళుతున్న బాట సారులకు వీటి వల్ల మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని అందు వలన విద్యుత్ తీగలు పెట్టకూడదు అని, దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇకమీదట ఎవరైనా ఇటువంటి పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా విద్యుత్ వైర్లు ఉచ్చులు పెట్టినచో పసర పోలీస్ వారికి సమాచారం అందించాలని పసర ఎస్సై అచ్చు కమలాకర్ అన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి పనులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి

*పరకాల ఫిబ్రవరి 28( ప్రభాత వార్త )*

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల మండలం పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఐక్యత కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పోచారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకై 5 కోట్ల 74 లక్షలు 8 వర్కులు మంజూరైనట్లు చెప్పారు. గ్రామంలో 708 మందికి 51లక్షల 19వేల రైతు ఋణ మాఫీ జరిగిందన్నారు. 443 మందికి 2కోట్ల 97లక్షలు రైతు భరోసా పథకం ద్వారా లబ్ది పొందారు, 256 ఇండ్లకు 7లక్షల 70వేల రూపాయలతో గృహ జ్యోతి పథం ద్వారా ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథం 268 మహిళలకు రూ.500లకు గ్యాస్ పంపిణీ, కల్యాణ లక్ష్మిషాదిముబారక్ పథం ద్వారా 14మందికి 14లక్షల 2వేయిలు మంజూరు, సీఎంఆర్ఎఫ్ 11 మందికి 3లక్షల 13వేలు మంజూరు, ఒక్కరికీ ఎల్ఓసి రెండు లక్షలు రూపాయలు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 59 మందికి, 317 ఇందిరమ్మ ఇళ్లు, 31 మందికి రేషన్ కార్డులు,సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళా సంఘాలకు రుణాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేసిందని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలి సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ దేశంలో ప్రప్రథమంగా కుల జన గణన సర్వే చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు .బీసీ కుల గణన, ఎస్సి వర్గీకరణ విషయంలో గ్రామంలో సమర్థవంతంగా ప్రతి ఇంటిని సర్వే చేసామన్నారు.రాష్ట్రంలో కుల జన గణన సర్వే చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో పలు అభివృద్ధి పనులు కావలసిన సీసీ రోడ్డులు డ్రైనేజీ, లింక్ రోడ్డు కావాలని తీర్మానం చేసి హాజరైన కార్యకర్తలు, ప్రజలు సంతకాలు చేసి రేవూరి ప్రకాశ్ రెడ్డి కి పంపించారు.ఈ సమావేశంలో మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యులు అల్లం రఘు నారాయణ, నలుబోలు కిష్టయ్య, బొజ్జం రమేష్, పల్లెబోయిన శ్రీనివాస్, కొత్తపల్లి రవి, కొలిపాక చందు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభావం స్థానికం పై పడేనా ?

### ఎమ్మెల్సీ ఎన్నికలు టర్నింగ్ పాయింట్ ?

*( పరకాల ప్రభాత వార్త )*

వచ్చేనెల మూడవ తేదీన ఓట్ల లెక్కింపు తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. ఈ క్రమంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమకు అనుకూలురు లు అయినవారి మద్దతు నిచ్చారు. నిశ్శబ్ద ప్రచారం అంతర్గతంగా కొనసాగించారు. అంతే కాకుండా స్థాయి కంటే అత్యధికంగా వ్యయం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఎమ్మెల్సీ ఫలితం రాబోయే స్థానిక ఎన్నికలపై పడనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికిని కాపాడుకోవాలని, అలాగే తమ ఉనికిని ప్రతిష్టాపించుకోవాలని, తమ స్థానాన్ని సుస్థిరంగా నిలుపుకోవాలని,ప్రధాన పార్టీలు చాప కింద నీరులా ప్రచారం నిర్వహించాలని సమాచారం. తమ మిత్రబృంద ఉపాధ్యాయుల నివాసాల్లో చుక్క,ముక్క, విందులు కూడా ఇచ్చారని సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపైనే స్థానిక సమరంలో జయపజయాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకని అంటే అసెంబ్లీ ఎన్నికలు ఒకరకంగా ఉంటే, పార్లమెంట్ ఎన్నికల మరో రకంగా ఫలితాలు వచ్చాయని చెబుతున్నారు. అందుకే గ్రామ పంచాయతీ ఎన్నికలలో, ప్రాదేశిక ఎన్నికలలో, పురపాలక ఎన్నికలలో ఫలితాలలో విజయబావుట తిరుమరుగయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమరానికి ఎమ్మెల్సీ ఎన్నికలు టర్నింగ్ పాయింట్ అని పేర్కొంటున్నా కాగా ఎమ్మెల్సీ ఫలితాల ప్రభావం స్థానిక ఎన్నికలపై పడేనా? అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



## జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ధర్మసాగర్ లో జాతీయ సైన్స్ డే ఉత్సవాలు!

*ప్రభాతవార్త, హన్మకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి 28:*

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మురళి గారి అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రతి ఒక్కరి పర్యావరణ ఉపన్యాస ముఖ్య వక్త గా విచ్చేసిన జ్ఞాన వేదిక



హనుమకొండ జిల్లా అధ్యక్షులు కాజీపేట పురుషోత్తం ప్రసంగించారు. ఇందులో భాగంగా ప్రస్తుత పర్యావరణ స్థితి, మనం ఎదుర్కొంటున్న సవాళ్లు, పర్యావరణాన్ని ఎలా సంరక్షించుకోవాలి మరియు భావితరాలకు మనం అందించాల్సిన సహజ వనరులు (నేచురల్ రిసోర్సెస్) గురించి వివరించారు. అలాగే విద్యార్థులందరిచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. జనవిజ్ఞాన వేదిక హనుమకొండ మండల అధ్యక్షులు వకలాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, సామాన్య శాస్త్ర ప్రాముఖ్యత, జన విజ్ఞాన వేదిక ఆవిర్భావం, ప్రశ్నించే తత్వం, సత్యాన్వేషణ గురించి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు 6 నుండి పదవ తరగతి వరకు సుమారు 150 విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 28*

ఘనంగా సైన్స్ డే దినోత్సవ వేడుకలు విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సరిత అన్నారు. శుక్రవారం సైన్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల/కళశాలలో ఏర్పాటుచేసిన



సమావేశంలో విద్యార్థులు తయారుచేసిన లైవ్ ఆర్గాన్, సోలార్ ఏనర్జీ, వాటర్ ట్యాంక్ అలారం, సెక్యూరిటీ అలారం, అగ్నిపర్వత నమూనాలతోపాటు పలు రకాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు.వాటి పని తీరు, ప్రాధాన్యతను ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ మారుతున్న సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర,సాంకేతిక విజ్ఞానాన్ని నేర్చుకోవాలని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. భారతదేశానికి సివి రామన్ చేసిన సేవలు మరువలేనివని, గొప్ప శాస్త్రవేత్తల అడుగుజాడల్లో ముందుకు వెళ్లాలని విద్యార్థులను సూచించారు.అనంతరం విద్యార్థులు సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసేలా వివిధ రకాల నృత్య ప్రదర్శనలు,పాటలను పాడి విద్యార్థులు ఘనంగా సైన్స్ డే దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా వేతనాలు లేవు కమిషనర్ కు పారిశుద్ధ కార్మికుల ఫిర్యాదు

### ఆగ్రహం వ్యక్తం చేసిన వార్డు ఆఫీసర్

*(పరకాల ప్రభాత వార్త )*

పరకాల పరకాల సంఘంలో పారిశుద్ధ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ కు వినతిపత్రం అందించడంతో మునిసిపల్ వార్డు ఆఫీసర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఉండగా నేరుగా కమిషనర్ కు వినతి పత్రం ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేయడంతో అక్కడికి చేరుకున్న సానిటరీ ఇన్స్పెక్టర్ పరిస్థితిని వివరించెందుకు ప్రయత్నించగా అతనిపై కూడా వార్డు ఆఫీసర్ రవి అగ్రవర్ వ్యక్తం చేశారు. దీంతో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ తను ఉపయోగించే వస్తువులను పడేసి బయటకు వెళ్ళిపోయాడు. వేతనాలు లేవని సిబ్బంది అడగడానికి ప్రయత్నిస్తున్న వారిపై వార్డు ఆఫీసర్ దురుసుగా ప్రవర్తించిన రవిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పరిశుద్ధ కార్మికులంతా ఏకమై ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులకు ఆర్థిక పొదుపు చాలా అవసరం...

### శాయంపేట ఎస్బిఐ మేనేజర్ రాజేష్.

*శాయంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*

విద్యార్థులకు ఆర్థిక పొదుపు చాలా అవసరమని శాయంపేట ఎస్బిఐ రాజేష్ అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాయంపేట ఎస్బిఐ మేనేజర్ రాజేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆర్థిక క్రమశిక్షణ చాలా ముఖ్యమని తెలిపారు.ఈ ఆర్థిక



క్రమశిక్షణ రేపటి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు, ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను తీసుకొని పొదుపు చేయాలని, ఇప్పుడు చేస్తున్న ఈ పొదుపే రేపు బంగారు భవిష్యత్తు అవసరాల కోసం చాలా ఉపయోగపడుతుందని ఎవరి దగ్గర చేయి చాపాల్సిన పని ఉండదని అన్నారు, ప్రస్తుత సమాజంలో ఆర్థిక నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వాటి నుండి తస్మాత్ జాగ్రత్త అని విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు పంపించిన లింక్స్ గాని ఓటీపీలు గాని ఎవరికి షేర్ చేయవద్దని అన్నారు, ఒకవేళ తెలియక సైబర్ నేరాల వలలో పడినట్లయితే వెంటనే గుర్తించి బ్యాంకును గాని పోలీసులను గాని సంప్రదించి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. తద్వారా మీకు సహాయం చేయడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు హాస్టల్లో సైన్స్ వేర్ నిర్వహణని తిలకించారు. విద్యార్థుల యొక్క ప్రతిభను చూసి విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా అదృష్టవంతులని ఈ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తారని తెలియజేశారు. నేను కూడా గురుకుల పాఠశాలలోనే చదివి బ్రాంచ్ మేనేజర్ గా ఉన్నానని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో చదువుకున్నందుకు చాలా గర్వ పడుతున్నానని, మీరందరూ కూడా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజిని, ప్రభుత్వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు, విడ్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్స్ మారపెల్లి క్రాంతికుమార్, విజయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పర్వత వాహన సేవలో మల్లన్న

*ఐనవోలు,ప్రభాతవా ర్త*

ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్స వాలలో భాగంగా ఐదవ రోజు ఉ దయం పర్వత వాహనసేవ,గవ్యాంతపూజలు,రుద్రహోమం,చండీ హో మం,మృగయాత్ర, ధ్వజావారోహణ,నిత్యోపాసన,బలిహరణ, పూ ర్ణాహుతి,చూర్ణోత్స వం,వసంతోత్స వం,త్రిశూలస్నానము,అవబృదు కార్యక్రమాలు నిర్వహించారు.రాత్రి పవళింపు సేవ, పుష్పోత్సవము ఏకాంత సేవ, పండిత ఆశీర్వచ నం, పండిత సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రా వు, ఉప ప్రధానార్చకులు పాతర్ల పాటి రవీందర్, ముఖ్య అర్చకులు, పాతర్లపాటి శ్రీనివాస్ ఐనవోలు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి,అర్చకులు నం దనం భాను ప్రసాద్ శర్మ,నందనం మధు శర్మ,పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ, ఉప్పుల శ్రీనివాస్, దేవేందర్అర్చక సిబ్బంది పాల్గొన్నారు.





# పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవు

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### రెవెన్యూ వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

పన్నుల వసూళ్లలో నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో రెవెన్యూ వసూళ్ల పురోగతి పై ఆర్ ఐ లతో జరిగిన సమావేశం లో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భం గా కమిషనర్ ఇప్పటివరకూ జరిపిన వసూళ్ల పురోగతిని ఆర్ ఐ లవారిగా రివ్యూ నిర్వహించి మాట్లాడుతూ ఇటీవల సి డి ఎం ఏ వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి వార్డు ఆఫీసర్ నుండి అదనపు కమిషనర్ వరకు సూచించిన లక్ష్యాలను చేరుకోకపోతే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. వసూళ్ల తీరు ను తేలికగా తీసుకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆర్ ఐ లు సంబంధిత బిల్ కలెక్టర్ లు ప్రతి రోజూ 300 గృహాలను సందర్శించాలని, ఆర్ ఐ లకు ఈ ఆర్థిక సంవత్సరం లో కేటాయించిన మొత్తం లక్ష్యం పై దృష్టి సారించి వసూళ్లు జరపాలని ఆదేశించారు. రెడ్ నోటీసులు జారీ చేసిననూ పన్నులు చెల్లించని యాజమాన్యాల ప్రాపర్టీ సీజ్ చేయాలని అన్నారు. అతి తక్కువ మొత్తం లో వసూళ్లు జరుపుతున్న బిల్ కలెక్టర్ లు ఆర్ ఐ ల పై రెవెన్యూ ఆఫీసర్ లు ప్రత్యేక దృష్టి సారించి అందుకు గల కారణాలు విశ్లేషించి వసూళ్లలో పురోగతి సాధించేలా చూడాలని అన్నారు. పన్ను చెల్లింపు దారులకు టాక్స్ చెల్లించేలా బల్క్ మెసేజ్ లు పంపించాలని ఇందులో పేమెంట్ లింక్ లు పంపి అట్టి లింక్ ఓపెన్ చేసినట్లయితే చెల్లించాల్సిన పన్ను కనిపించే వెసులుబాటు తో పాటు ఈ లింక్ ద్వారా పన్ను చెల్లించే సౌకర్యం ఉండాలని అన్నారు. నగర వ్యాప్తం గా విస్తృతంగా ప్రచారం కల్పించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 117.27 కోట్లు కాగా ఇప్పటివరకు 52.66 కోట్లు అనగా 45.25 వసూళ్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు జి రవీందర్ ,రాజేశ్వర్ తోపాటు ఆర్ ఓ లు యూసుఫోద్దీన్, శ్రీనివాస్ ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ ఆదర్శ స్కూల్లో సైన్స్ డే

భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో సైన్స్ డే విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున ఇండియన్ భౌతిక శాస్త్రవేత్తసివి రామన్ చిత్రపటానికి ఎంఈఓ సునీత రాణి,పాఠశాల ప్రిన్సిపాల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదర్శ పాఠశాల సైన్స్ టీచర్ పర్యవేక్షణలో విద్యార్థులు లో కాస్ట్ యూస్ అండ్ త్రో మెటీరియల్ తో తయారు చేసిన సైన్స్ మోడల్స్ ను విద్యార్థులు తమ తరగతి గదుల్లో ప్రదర్శించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాల్లో శాటిలైట్, ప్రోక్లిన్, విద్యుత్ తయారీ విధానం, అతిథులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర గా విజ్ఞాన శాస్త్రము జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న క్రమంలో విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచిస్తూ సైన్స్ పై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులను సూచించారు. అనంతరం విద్యార్థులకు సహకరించిన సైన్స్ టీచర్స్ ని అభినందించి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సైన్సు విభాగ అధ్యాపకులు అయినా ఏ స్వరూప, భవాని ,సుమలత, పద్మ ,సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# వరంగల్ వాసులకు చిరకాల వాంఛ నెరవేరింది

### మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### మంత్రి కొండా సురేఖ వెల్లడి

.వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరిందని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ఇది సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులు స్థానిక



ప్రజాప్రతినిధులు వరంగల్ జిల్లా ప్రజల అదృష్టమని ఆమె వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా వాసులు గాల్లో తేలే వార్త ఇది అని పేర్కొన్నారు. ఓరుగల్లు వాసులు ఎళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేసింది అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు. మమునూరు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయం అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ అంశంపై తీవ్రంగా చేసినట్టు చెప్పారు. మామునూరు విమానాశ్రయాన్ని అతి త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె వెల్లడించారు. ఈక్రమంలోనే.. మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో తమ ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున సహకారం అందించాలని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. జిల్లా మంత్రిగా తాను జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి.. మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన పలుమార్లు చేసినట్టు చెప్పారు. ఆ సందర్భంలో... గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి హోదాలో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో సంప్రదింపులు జరిపినట్టు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ జిల్లా మొత్తం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కెన్యా లోని సహకార సంఘాల సమావేశం

### హాజరైన ఎం సి ఆర్ సి అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

కెన్యాలోని సహకార సంఘాల అభివృద్ధి సమావేశం కు మాజీ ఎమ్మెల్యే ఎన్సిఆర్సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. నెట్వర్క్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ కోపరేటివ్ ఇన్ ఏసియా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం2025 ఈనెల 24 నుండి ప్రారంభమై 28న ముగిసిన సమావేశం కెన్యా సమావేశ ప్రతినిధులు సభ్యుల ఆధ్వర్యంలో ముంబాస నగరంలో జరిగిన ఈ సమావేశంలో ఎం సి ఆర్ సి అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి ముల్కనూర్ సహకార సంఘం అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, సంఘం కు సంఘం సభ్యులు సంఘానికి సహకరిస్తున్న విధానాన్ని వివరించారు. అనంతరం స్టడీ టూర్ లో భాగంగా అండర్స్టాండింగ్ ది కెన్యా మోడల్ ఆఫ్ కోపరేటివ్ అండ్ అగ్రికల్చర్ సిస్టమ్స్ అనే అంశంపై కెన్యాలో విజయవంతమైన సహకార నమూనాలు విజయవంతమైన వ్యవసాయ క్రెడిట్ సహకార సంఘాలకు నిర్వహించ నిర్వహించబడుచున్న వినూత్న వ్యూహాలు,సభ్యుల ఓటింగ్ తో సహా కీలక నిర్ణయం తీసుకునే ప్రక్రియలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎన్సీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్సిడిసి చైర్మన్ పంకాజ్ కుమార్ బన్సాల్ ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాన్ తదితరులు పాల్గొన్నాం







# పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఏసీపీ భోజరాజు,ఎస్. ఐ లు



సాధిక్ అలీ , రవీందర్, మధు బాబులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీలు నాగయ్య , సురేంద్ర, సత్యనారాయణ, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్, స్పర్జన్ రాజ్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి.

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్.

### ఇంటర్ పరీక్షలు, ఎల్ఆర్ఎస్ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

### నిర్వహించిన రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంత కుమారి.

### పాల్గొన్న కలెక్టర్ సత్య శారద,

### జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకిడే.

వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

మార్చి 5వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థుల సందేహాల నివృత్తి కి టోల్ ఫ్రీ నెం. 9240205555 ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధికారి శ్రీధర్ సుమన్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, విద్యుత్తు, ఆర్టీసీ, పోలీసు, పోస్టల్ సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీవో లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు... వసతిగృహాలు తనిఖీచేసిన అధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రతీశుక్రవారం ప్రత్యేక అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను



సందర్శించి తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశానుసారం శుక్రవారం మండలప్రత్యేక అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులందరూ జిల్లాలోని వివిధ మండలాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాలను సందర్శించి వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రతిభను పరీక్షించి, పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.

## జడ్పీ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

### - 40వేల ల్యాబ్ పరికరాల వితరణచేసిన హరిచరణ్

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
ప్రయోగశాల ఏర్పాటు వల్ల పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తి పెరగడమే కాకుండా శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందుతుందని, అలాగే ల్యాబ్ పరికరాలు అందించిన పూర్వ విద్యార్థి హరిచరణ్‌రాజు సేవలు పిల్లలకు ఎంతోఉపయోగపడుతాయని మండల విద్యాధికారి ఇర్రి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌ను



ప్రారంభించారు. ఈసందర్భంగా ల్యాబ్‌కు అవసరమైన పరికరాలను 1984-85 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి సి.ఎం. హరిచరణ్ రాజు విరాళంగా అందచేశారు. కాగా, శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ఇర్రి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రయోగశాల ఏర్పాటు వల్ల పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తి పెరగడమే కాకుండా శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందుతుందని, అలాగే ల్యాబ్ పరికరాలు అందించిన పూర్వ విద్యార్థి హరిచరణ్‌రాజు సేవలు పిల్లలకు ఎంతోఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పృధ్వీరాజు, బాలరాజు, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మీనర్సమ్మ, విజయలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన సైన్స్ టీచర్ యాదగిరిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు నిర్మల, జీవకుమారి, బాలరాజును, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## తుమ్మబాల హైస్కూల్‌లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలం బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్ సి.వి రామన్ ఆవిష్కరణ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల సైన్స్ మోడల్స్, పలు ప్రదర్శనలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వై.బాల్‌రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్.భాస్కరాచారి, ఆరతి, సిహెచ్ అశోక్, శాంతా, ఫర్జానా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండిన పంటపొలాలు పరిశీలించిన సీపీఐ బృందం

**జనగామ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో ఎండిన పంటపొలాలను సీపీఐ, రైతుసంఘం నాయకులు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో జనగామ జిల్లాలో దేవాదుల ద్వారా నీరు



తీసుకొచ్చి చెరువులు నింపడంలో ఇరిగేషన్ అధికారుల, వ్యవసాయ అధికారుల సమన్వయ లోపం, వారి వైఫల్యం వలన, పొట్ట దశకు వచ్చిన వరి చేనుకు ఈ దశలో నీరు లేకపోవడం వలన వడ్లకొండ, గానుగపాడు,మరిగడి, పెద్దపాడు, ఎర్రగుంట తండా, గ్రామాల నుండి రైతులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం ముందు వచ్చి ధర్నా చేసే పరిస్థితి రావడానికి ఇరిగేషన్ అధికారులె బాధ్యత వహించాలన్నారు. వడ్లకొండ గ్రామంలో ఎండిపోయి నెర్రెలు బారిన బర్రెలు, గొర్రెలు, పశువులు మే యడం కనిపించిందని, జిల్లాలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉన్నందువలన పంటలేసినటువంటి ప్రతి రైతు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. సుమారు నాలుగు ఐదు వందల ఫీట్ల లోతు వేసిన బోర్లు అన్ని ఎత్తి పోయినాయి. వడ్లకొండ గ్రామంలోని రెండు మూడు వందల ఎకరాల పొలాలు ఎండిపోయినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ రెండు మూడు రోజుల్లో గనుక అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని నీళ్లు వదిలినట్లయితే కొంత మేర కన్నా పంటలు దక్కుతాయని వారు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకొన్నారు. తక్షణమే గనుకచర్య తీసుకోకపోతే రైతులు తీవ్రమైన పోరాటాలకు సిద్ధమైతే ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ బాధ్యత వహించాల్సిన పరిస్థితి పడుతుందని రాజారెడ్డి అన్నారు. రైతులు అధైర్య పడకుండా పోరాటం ద్వారా సాధించుకుందామని రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజారెడ్డి తో పాటు మోటి శ్రీశైలం, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆది సాయన్న ,జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పరి సోమయ్య, బెదిగం చంద్రయ్య కృష్ణ, వెంకటాద్రి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళాలు

**నర్మెట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
నర్మెట మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల విగ్రహ ప్రతిష్ఠ చేశారు. కాగా, దాతలు ప్రజ్ఞాపురం అంజయ్య దంపతులు పదివేల నూట పదహారులు, చిర్రా ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు రూ.5116, సంగి మల్లేశం దంపతులు 10,116లు శుక్రవారం కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, సభ్యులు పాతూరు శేఖర్, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, కల్లూరి గణేష్, ప్రజ్ఞాపూర్ నరసింహులు, దన్నారపు మురళి, సురేందర్ దాతలు తదితరులు పాల్గొన్నారు.





# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రతీ విద్యార్థి శాస్త్రీయపరిజ్ఞానం అలవర్చుకోవాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
శాస్త్రీయ పరిశోధనా జ్ఞానాన్ని ప్రతీ ఒక్క విద్యార్థి అలవరుచుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.భారతిదేవి అన్నారు. శుక్రవారంతెలంగాణ మోడల్ స్కూల్ బచ్చన్నపేటలో పురస్కరించుకొని



జాతీయ సైన్స్‌డేని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలైన ట్రాఫిక్ నియంత్రణ, వర్షపు నీటిని నిల్వచేసే విధానం, గాలి కాలుష్యాన్ని అరికట్టడం, మన ఇంటి వైద్యంచిట్కాలు, అంతరిక్షంలోని ఉపగ్రహాల నమూనా, రసాయనాల వాడకం మొదలైన వాటిని విద్యార్థులు ప్రయోగశాలలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులందరూ పాల్గొని శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. భారతిదేవి మాట్లాడుతూ విద్యార్థులందరూ సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని సైన్స్‌లో ఎప్పటికప్పుడు నూతనంగా వచ్చే మార్పులకు అనుగుణంగా అవగాహనను పెంచుకొని తగినశాస్త్రీయ పరిశోధనా జ్ఞానాన్ని ప్రతీఒక్క విద్యార్థి అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషారాణి, తులసి, రామకృష్ణ, సబిత, సుధీర్‌కుమార్, వెంకటేశ్వర్లు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటలను కాపాడాలని ధర్నా, రాస్తారోకో

**జనగామ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
సాగునీరు లేక ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరుతూ రైతులతోపాటు వివిధపార్టీల గ్రామశాఖ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామ మెయిన్‌రోడ్డుపై జనగామ-హుస్నాబాద్ రహదారిపై రైతులతోపాటు వడ్లకొండ గ్రామానికిచెందిన బీజేపీ గ్రామశాఖనాయకులు కాసర్ల అశోక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ నాయకులు నామాలరాజు, నామాల భాస్కర్ ఆధ్వర్యంలో రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఈసందర్భంగా ఎండిన వరికర్రలు పట్టుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి వెంటనే కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరారు. ఈసందర్భంగా జనగామ సీఐ దామోదర్‌రెడ్డి ఇరిగేషన్ డీఈతో రైతులకు ఫోన్‌లో మాట్లాడించి రెండురోజుల్లో సాగునీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో వడ్లకొండ గ్రామ రైతులతోపాటు బీజేపీ, బీఆర్ఎస్‌పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో శుక్రవారం తర్నాలకుంటలో ఉపాధిహామి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పనులు కల్పించాలన్నారు. ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్న ఫాంఫండ్ తవ్వకాల పనులను పరిశీలించారు. పని ప్రదేశాలలో కూలీలకు మౌళిక వసతులు కల్పించాలన్నారు. అనంతరం చాపల బండ తండాలో ఈజిఎస్ పథకం కింద మంజూరైన నాగపూరి రాజేందర్ అనే రైతు ఎకరం భూమిలో డ్రాగెన్ ఫ్రూట్ పంటను పరిశీలించారు. ఎలా సాగు చేస్తున్నారు.



వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాభోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో మరింత ముందుకు పోవాలని సూచించారు. ఉపాధిహామి పథకంలో ఎవరైనా అవకతవకలు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో నీటి సమస్య ఉంటే బావులను అద్దెకు తీసుకొన నీటిని గ్రామాలకు అందేవిధంగా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా చేయాలన్నారు. ఫాం ఫండ్స్ పాడి పశువుల పెంపకం, చేపల పెంపకం హార్టికల్చర్ తోటల పెంపకం వంటి పనులు రైతులు ఎంచుకోవాలని, ప్రభుత్వం రాయితి కల్పిస్తుందన్నారు. వ్యవసాయ సేద్యానికి భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని నేల రకాన్ని బట్టి రక రకాల పంటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసీఈవో రాంరెడ్డి, డీఆర్డివో కౌసల్యదేవి, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపీవో శ్రీనివాస్, ఈసి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బ్యాటరి దొంగలు అరెస్టు

*నల్లబెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



పలు గ్రామాలలో సోలార్ రైతులకు సంబంధించిన బ్యాటరీలను అపహరించిన దొంగలను అరెస్టు చేసినట్లు నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలు తెలిపారు. నల్లబెల్లి క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టగా మల్లంపల్లి వైపుగా వెళుతున్న ఆటోలో నలుగురు వ్యక్తులు ప్రయణిస్తున్నారు. అనుమానం వచ్చి ఆటోను పరిశీలించే ప్రయత్నంలో ఆటో వదిలి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకోగా ఆటోలో పది బ్యాటరీలు లభ్యమ య్యాయి. పట్టుబడిన వారిలో భూక్య నవీన్, అల్లాడి దుర్గస్వామిలను పర్వతగిరి మండలానికి చెందిన వారిగా గుర్తించామని, అదేవిధంగా సంగెం మండలం తీగరాజుపల్లికి చెందిన గూడూరు అరవింద్, సందీప్, అవినాష్‌లు ఉన్నారని తెలిపారు. వీరి నుండి పది బ్యాటరీలు ఆటో స్వాధీనం చేసుకున్నట్లు నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో పట్టు సాధించాలి

**-జిల్లా సైన్స్ అధికారి డా.శ్రీనివాస్**

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్ర సాంకేతిక రంగాల్లో పట్టు సాధించాలని జిల్లా సైన్స్ అధికారి డా. కే.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్ అంతర్జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నూతన పరిజ్ఞానంతో కొత్త విషయాలను ఆవిష్కరించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబీట్లను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహూమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి బాలకృష్ణ, ఎంపిడివో శ్రీవాణి, ఎస్ఐ రాజేష్‌రెడ్డి, ట్రస్మా డివిజన్ అద్యక్షులు పాశికంటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సరళ, సైన్స్ ఉపాధ్యాయులు నాగేశ్వరచారి, వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు జగన్మోహన్, సరిత, శైలజ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. కాగా ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డా.సీవి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అలాగే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయ, సైన్స్ ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజి రావు, మాధవి, సుందర్‌లు పాల్గొనగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపాన్యాస నాటకపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



## విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కనబర్చాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కనబరిస్తే వారి భవిష్యత్ ఉజ్వలమయం అవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. వుక్రవారం పట్టణంలోని శ్రీ అభ్యాస్ స్కూల్ నందు స్కూల్ కరస్పాండెంట్ చైర్మన్ నరహరి స్వాతి రాజేందర్‌రెడ్డిల అధ్యక్షతన స్కూల్ ఇంచార్జి మాధవి, సైన్స్ టీచర్ తేజస్విని, సుమల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులచే భౌతిక శాస్త్ర విజ్ఞాన శాస్త్ర విషయాలపై ప్రదర్శన చేపిస్తూ నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగూ విచ్చేసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు సైన్స్‌పై, శాస్త్ర సాంకేతికి అంశాలపై పట్టు సాధించడం ద్వారా వారు ఉన్నతమైన శిఖరాలను చేరుకుంటున్నారన్నారు. ప్రస్తుత రోజుల్లో సైన్స్ అనేది మానవ జీవితంలో ఎంతో ప్రాధాన్యమైన శాస్త్రమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.మోహన్‌దాస్గారు, పాఠశాల చైర్మన్ నరహరి స్వాతి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మథర్స్ లాండ్ పాఠశాలలో....:**పట్టణంలోని మదర్స్‌లాండ్ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్, సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ పాసికంటి రమేష్, ప్రిన్సిపాల్ నవిత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబీషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పలు ఎగ్జిబీట్లను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం

*నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



ఆర్టీసి నర్సంపేట డిపోలో ఉద్యోగులు ఏడీసీ పొగుకు సాంబయ్య, కండక్టర్ జయప్రద పదవి విరమణ చేయుచున్న సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి అభినందన సభ ఏర్పాటు చేసి వారికి మెమోంటో, పూలదండలతో బహుమతులు ప్రధానం చేసి శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆర్టీసిలో 38 సంవత్సరాలు సుదీర్ఘంగా విశిష్ట సేవలు అందించిన సాంబయ్య, జయప్రద విరమణ తరువాత కుటుంబంలో సంతక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలతో, శాలువాలతో బహుమతులతో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఎంఎఫ్ ప్రభాకర్, సెక్యూరిటి హెడ్ వీరారెడ్డి, టీం, రిటైర్డ్ ఉదోఖ్యగులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*దుగ్గొండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



మండలంలోని స్వామి రావుపల్లి గ్రామానికి చెందిన కూచన రవి ఇటీవల మృతిచెందారు. మృతుడి కుమారుడు సాయికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతుడి తల్లి కూచన రాజ్యలక్ష్మిని ఎల్కతుర్తి మండలానికి చెందిన ఫోటో గ్రాఫర్ కాటూరి మధూకర్, జన్నారపు నవీన్‌లు పరామర్శించి ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకొని మృతిడి భార్యకు 50 కిలోల బియ్యం అందజేశారు. కూచన కుమార స్వామి, కూచన రణదీప్, కూచన శ్రీను, కొండ్ల సర్వేశంలు పాల్గొన్నారు.

## వాగ్ధానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



పాలకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలని ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు కుసుంబ బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును వేగవంతం చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఏ విధమైన శరతులు లేకుండా అర్హులందరికి పథకాలు అందేలా ప్రభుత్వం చేయాలన్నారు. గడిచిన పది సంవత్సరాల క్రితం పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుడు విధానాలను అవలంభించకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు సరైన విధానాలతో ముందుకు సాగాలన్నారు. నాయకులు ఎల్లబోయిన రాజు, పేరబోయిన చేరాలు, బత్తిని కుమారస్వామి, చందర్‌రావు పాల్గొన్నారు.

## చంద్రయ్యపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

*దుగ్గొండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా.రాకేష్ 50మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. 30 సంవత్సరాలు పైబడిన వరికి బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవిలో బయటికి వెళ్లేముందు తలకు తలపాగ చుట్టుకోవాలన్నారు. తెల్లటి దుస్తులు వేసుకొని బయటికి రావాలన్నారు. అనంతరం పలు అంశాలపైన అవగాహన కల్పించారు. డా.భరత్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.




# నిర్దేశిత సమయంలో సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



నిర్దేశిత సమయంలో సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం గణపురం మండల పరిధిలోని మెసర్స్ లక్ష్మి గణపతి ఇండస్ట్రీస్, బుర్రకాయల గూడెం మెసర్స్ జానకిరామ్ ఆగ్రో ఇండస్ట్రీని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తో కలిసి తనిఖీ చేశారు. 202324 సీజన్‌కు సంబంధించిన రబీ, 202425 ఖరీఫ్ దిలీళి (కస్టమ్ మిల్డ్ రైస్ ) ను నిర్ణీత సమయ పరిమితిలో పూర్తి చేయాలని స్పష్టంగా సూచించారు. మిల్లర్లను నిరంతర పర్యవేక్షణ చేస్తూ రబీ, ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి, నిర్దేశిత గడువులోపు సి ఎం ఆర్ లక్ష్యాన్ని పూర్తిచేయాలని సూచించారు.

## ఉద్యోగ విరమణ కార్మిక కుటుంబానికి సన్మానం

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



భూపాలపల్లిఏరియాలోని కేటీకే ఐదవగనిలో ఫ్యాన్ ఆపరేటర్ గా పనిచేస్తున్న తుమ్మేటి రఘోతంరెడ్డి శుక్రవారం ఉద్యోగ విరమణ చేయగా గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ చేసిన తుమ్మేటి సుచరిత రఘోతంరెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జాకీర్ హుస్సేన్, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య నాయకులు అడిగొప్పల సమ్మయ్య, దేవరకొండ మధు గాజ సాంబయ్య నరేష్ నేత, అజ్మీర శంకర్ నాయక్, బి నరేందర్, కిరణ్, తడక కిరణ్, తిరుపతి, వెంకన్న వంశీ పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్లో వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

*గణపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో భారతదేశ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి. వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ,విద్యార్థులచేత సైన్స్ ఫెయిర్ నిర్వహించి, రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఎగ్జిబిట్ తో సహా నూతన పోకడలు కలిగిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు ,వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ నేటి ప్రస్తుత పరిస్థితుల్లో మనిషికి, సైన్స్ కు అవినాభావ సంబంధం ఉందని ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల సద్భావన కలిగి ఉండి సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సృష్టించి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని భారత దేశ ఔన్నత్యాన్ని నలుమూలలా తెలియజేయాలని అందుకు పాఠశాల నుండే బీజం పడాలని ,సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధుకర్, మరియు సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్, రజని ,కావ్య, శ్రీవిద్య మరియు ఇతర ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకూ అండగా బిజెపి కీర్తి రెడ్డి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



బిజెపి నాయకత్వం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవార జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న బి ఎం ఎస్ నాయకులు ఈర్ల సదానందం, ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏబీవీపీ నాయకులు ప్రేమ్ ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడును తుల నిషిదర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగంధర్, బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పని శ్రీనివాస్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సుజేందర్, కార్యదర్శి రేణిగుంట్ల మల్లేష్ , నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్ , కొమరన్న, విప్లవ కుమార్, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల అప్పగింత..

*కాటారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



కాటారం మండలంలో పోగొట్టుకున్న పలువురి మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుక్కొని అందించినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ శుక్రవారం తెలిపారు. కె సముద్రం కల్వల గ్రామానికి చెందిన శివరాత్రి జీవన్ కు సంబందించిన రెడ్ మీ మొబైల్, కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తాళ్ల దిలీప్ కు చెందిన టెక్నో మొబైల్ , మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన కట్ల సందీప్ కు చెందిన వివో టీ3 ఎక్స్, కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన తులిసేగారి శివానికీ చెందిన ఐక్యూ 12356, కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బండం వసంత రెడ్డికీ చెందిన సామ్ సాంగ్ గెలక్సీ ల మొబైల్ లను అందజేసినట్లు తెలిపారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను కనుక్కొనడం లో కానిస్టేబుల్ లు గణేష్, రమేష్ లు కృషి చేసినట్లు తెలిపారు.

## బి ఎం ఎస్ నేతకు ఘన సన్మానం

*కోల్ బెల్ట్ , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఎనిమిదవ గనిలో శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన బి ఎం ఎస్ నాయకులు కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన మమ్మద్ నజియా బేగం యూసుఫ్ కుటుంబ సభ్యులకు శాలువ కప్పి సన్మానం చేసి సింగరేణిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగేందర్ ,బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సుజేందర్ ,కార్యదర్శి రేణిగుంట మల్లేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మార్చి 20 వరకు సర్వ శిక్ష అభియాన్ పనులను పూర్తిచేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



పిఎం శ్రీ, సర్వ శిక్షా అభియాన్ పనులను మార్చి 20వ తేది వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టిజి డబ్ల్యూ ఈ ఐడిసి ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో విద్యా, టిజి టిజి డబ్ల్యూ ఈ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో నిధులు మంజూరు, చేపట్టాల్సి న. పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పిఎం శ్రీ 8 పాఠశాలలకు, సర్వ శిక్షా అభియాన్ 5 పాఠశాలలకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అట్టి నిధులతో సైన్స్, కంప్యూటర్ ల్యాబ్స్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 20వ తేది వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఎంఈఓలు నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, టిజిడబ్ల్యూ ఈ ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం

**పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు**

**పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు**

*గణపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, విజయ్ కుమార్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## డెసిగ్నేషన్ మార్పు పట్ల బిఎంఎస్ హర్షం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

సింగరేణిలో రెండు కేటగిరిలో చెందిన ఉద్యోగుల డెసిగ్నేషన్ పేర్లను మార్పు చేస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం భూపాల్ పల్లి ఏరియా ఉపాధ్యక్షులు వెలబోయిన సుజేందర్ బ్రాంచ్ కార్యదర్శి రేణిగుంట్ల మల్లేష్ విడుదల చేసిన ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఈనెల 6న రాజస్థాన్లో జరిగిన రెండవ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి సుధీర్ గురుడే మజీల్ హక్ అండ్ సారి సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కోల్ ఇండియా సింగరేణి యాజమాన్యంతో చర్చించి బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డిసిగ్నేషన్ వెంటనే రద్దు చేసి పరిశ్రమలలో గౌరవప్రదమైన తోటి కార్మికులతో ఉండే విధంగా జనరల్ అసిస్టెంట్గా మారుస్తూ ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేసిందని వారు పేర్కొన్నారు.

# విద్యావ్యవస్థకు ఉపాధ్యాయులే మూలస్థంభాలు

**-జిల్లా విద్యాశాఖ**

**అధికారి రవీందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*

ప్రాథమిక విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులే మూలస్థంభాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. డిఎస్సి-2024ద్వారా నియామకమైన 253ఎస్జిటి విద్యార్థులకు మూడు రోజుల ఇండక్షన్ ప్రొగ్రాంను తెలంగాణ మోడల్‌స్కూల్, ఏకశిలా హైస్కూల్‌లో ఏర్పాటు చేయగా డిఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే ఉపాధ్యాయులు నిరంతరం తమ వృత్తి



నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా అవగాహన లేని అంశాలను తెలుసుకొని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో సమయపాలన పాటించాలని తద్వారా పాఠశాలలో సమయపాలనకు అలవాటు పడి మంచి ఉపాధ్యాయులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో అజాద్ చంద్రశేఖర్, డిఆర్‌పిలు ప్రవీణ్‌కుమార్, నాగముని, రమేష్, వీరన్న, ఓంకార్, యాదగిరి, ప్రవీణ్, శివప్రసాద్, లక్ష్మినారాయణ, సారంగం, సిఆర్‌పిలు రజిని, లింగమూర్తి, ఉప్పలయ్య, అరుణ, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## పెంకు కార్మికుల మెరుగైన వేతనానికై పోరాడుదాం

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



పెంకు కార్మికుల మెరుగైన వేతనానికై పోరాడాలని తెలంగాణ టైల్స్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె మధార్ అన్నారు. తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమ్మె నోటీసును ఈ నెల 10న యజమానులకు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఈ నోటీస్‌ను కలెక్టర్, ఆర్డివోకు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024డిసెంబర్1న కార్మికుల వేతన ఒప్పందం ముగిసిందని, 2025జనవరి1 నుండి నూతన వేతన ఒప్పందం జరుగాల్సి ఉండగా పెంకు పరిశ్రమ యజమానులు సరైన రీతిలో స్పందింకపోవడంతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పెంకు పరిశ్రయ యజమానులు వెంటనే స్పందించి కార్మికుల మెరుగైన వేతన ఒప్పందానికై ముందుకు రావాలని లేనియెడల సమ్మెకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, లింగ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాధవాపురం పాఠశాలలో సైన్స్ దినోత్సవం

*మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మాధవాపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను మల్యాల కృషివిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త ప్రశాంత్ పాల్గొని సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఐడెంటిటి కోసం కృషిచేయాలని, శాస్త్రీయ జ్ఞానాన్ని వినియోగించుకొని గొప్ప గొప్ప ఆవిష్కరణలు చేసి పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకరావాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ మనం ఇంత సౌకర్యవంతంగా జీవితాన్ని గడుపడానికి, వ్యాదుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండడానికి ప్రధాన కారణం సైన్స్ అని దాన్ని సరైన విధంగా వినియోగించుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్విజ్, సైన్స్ రంగవల్లి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు స్నేహలత, బాబురెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం నాగయ్య, రమాదేవి, పరమాత్మచారి, సుజాత, సౌభాగ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హమాలీ కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*

హమాలి కూలీలకు పనికి తగిన వేతనాన్ని అందజేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హమాలి సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట నాగన్న అన్నారు. శుక్రవారం బత్తుల వెంకన్న, కాంతి అధ్యక్షతన స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మిల్లులో, ఏసిగోడౌన్‌లలో అనేక సంవత్సరాలు పనిచేస్తున్నారని మూడు నెలలు పని ఉంటే మిగిలిన సమయంలో పనిదొరుకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి పని కల్పించే విధంగా చూడాలన్నారు. 50సంవత్సరాలు దాటిన ప్రతి హమాలీ కూలికి రూ.6వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా వ్యక్తిగత భీమా సౌకర్యం, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, హేమ, నాగమ్మ, లచ్చు, హరి, సునీత, సుశీల, మంగమ్మ, లాలు, లక్ష్మణ్, కోటి, సునిత తదితరులు పాల్గొన్నారు.



## హాల్‌టికెట్‌ల పేరుతో దోపిడి చేస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**-పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్**

*మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*




హాల్‌టికెట్‌ల పేరుతో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ దోపిడి చేస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదరిర్శ దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పిడిఎస్‌యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టేలా కొన్ని ప్రైవేట్ కళాశాలలు వ్యవహరిస్తున్న తీరు భయానకంగా మారుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని ఉచిత విద్య పేరుతో మోసపూరిత వ్యూహాలు రచించి పరీక్షల సమయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ విషయంపై పూర్తి విచారణ చేపట్టి సదరు కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్

**-ఉపేందర్ కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత**

**-ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ బండి నరేష్**

*బయ్యారం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*




మండలంలోని గంధంపల్లి గ్రామంలో 2024డిఎస్సిలో టీచర్ ఉద్యోగం సాదించిన ఉపేందర్ విదుల్లో భాగంగా స్కూల్‌కు వెళ్తున్న క్రమంలో నెలరోజులు తిరుగక ముందే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాధం జరిగి మరణించారు. ఉపేందర్ ఎస్‌బిఐ లైఫ్‌లో రూ.25వేలతో స్మార్ట్ పాలసీ తీసుకున్నారు. తన డెత్‌క్లైమ్ కింద వచ్చిన రూ.10లక్షల చెక్కును ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ బండి నరేష్ నామిని అయిన మృతుని బార్య స్వప్నకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ అడ్వైజర్ భూక్య కుమార్ మాట్లాడుతూ ఎస్‌బిఐ లైఫ్ స్మార్ట్ స్కాలర్ పాలసీ కేవలం రూ.25వేలు ఆఫ్ ఇయర్లి మోడ్ ఎంచుకొని పాలసి తీసుకున్న ఉపేందర్ యాక్సిడెంట్‌లో మరణించగా రూ.10లక్షల యాక్సిడెంట్ భీమా అందించడంతో పాటు మిగిలిన ఐదు సంవత్సరాల పూర్తి ప్రీమియం ఎస్‌బిఐ లైఫ్ చెల్లించి వారి పిల్లలకు 18సంవత్సరాలు పూర్తి అయ్యాక మెచ్యూరిటి డబ్బులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌మిత్ర భూక్య కుమార్, జె ఓటిసి లైఫ్ మిత్రలు జెట్టి యాకయ్య, మంత కార్తీక్, నరాల ఆంజనేయులు, ఎస్‌బిఐ లైఫ్ పాలసీదారులు పాల్గొన్నారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్‌డే

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*




టైలర్స్‌డేను పురస్కరించుకొని శుక్రవారం మేరు సంఘం ఆధ్వర్యంలో మేరుసంఘం భవన్‌లో టైలర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ రూపకర్త విలియం హోప్స్ చిత్రపటానికి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమ కోటేశ్వర రావు, అడమ మల్లికార్జున్‌లు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి జీవన పరిస్థితులలో రెడీమెడ్ వ్యవస్థ వచ్చి మేరు కులస్థులకు కులవృత్తి అయన దర్జీ పనులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం మేరు కులస్థులను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం సీనియర్ టైలర్స్ రామగిరి అశోక్, వెన్ను వెంకటేశ్వర్లులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు తాళ్ల రమేష్, కార్యదర్శి వెన్ను ప్రవీణ్, కోశాధికారి సోమ అశోక్‌లతో పాటు నాయకులు సింగు రమేష్, వెన్ను సమ్మయ్య, నోముల సర్వేశ్వర్‌రావు, పెండ్యాల వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ సోమన్న పదవీ విరమణ

*బయ్యారం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*



మండలంలోని వెంకట్రాంపురం పోస్టాఫిస్‌లో బిపిఎంగా విధులు నిర్వహిస్తున్న ఐ.సోమన్న వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు. సొమన్నకు ఐదు సంవత్సరాల సర్వీస్ ఉండగా ఆరోగ్య అనుకూలించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన పదవీవిరమణ కార్యక్రమంలో బయ్యారం ఎస్‌బిఎం శ్రీనివాసరావు, పోస్ట్ మాస్టర్లు, ఎంఓ మల్లిఖార్జున్‌లు పాల్గొని సోమన్నను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిపియం గట్టు కమలాకర్, లక్ష్మారెడ్డి, వెంకన్నబాబు, సూర్యానాయుడు, హరిప్రసాద్, సత్యనారాయణ చారి, భాస్కర్ రావు, యూసఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్టేజీ నిర్మించిన దాత మైనంపాటి

గార్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:

పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత చదువులు పూర్తిచేసుకొని అమెరికాలో స్థిరపడిన పూర్వవిద్యార్థి గార్ల మండల వాసి మైనంపాటి మురళీధర్‌రెడ్డి శైలజారెడ్డి దంపతులు స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్టేజీపై 1లక్ష రూపాయల విలువ కలిగిన పైకప్పు నిర్మాణం చేపట్టారని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా దాత మైనంపాటి మురళీధర్‌రెడ్డి, శైలజారెడ్డి దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. దాత మైనంపాటి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతు పూర్వవిద్యను అభ్యసించినందుకు గుర్తుగా మాతల్లిదండ్రులు మైనంపాటి హన్మంతరెడ్డి రంగమ్మ,ల జ్ఞాపకార్థం స్టేజీపైకప్పు నిర్మాణంకు ఆర్థిక చేయూత



నందించామన్నారు. క్రమశిక్షణతో గురువులు బోధించిన విద్యను గ్రహించి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, 10వ తరగతి వార్షిక పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫేర్ సి.వి రామన్ ఎఫెక్ట్‌ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్సై షేక్ రియాజ్‌పాష, విశ్రాంత మండల విద్యాధికారి గుడి రాంప్రసాద్, బాలుర ఉన్నతపాఠశాల హెడ్మాస్టర్ శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఎపిపిసి చైర్‌పర్సన్‌షేక్ సల్మా, ప్రముఖులు ఎడ్ల అప్పయ్య, పుల్లఖండం రమేష్‌బాబు, వజ్రం నాగేశ్వరావు, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, టి.రాములు, ఉపాధ్యాయ సిబ్బంది మాచర్ల సుందర్‌కుమార్, వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, సురేందర్‌రెడ్డి, నరసింహస్వామి, అశ్విని, రజిని, అబ్దుల్ ఖాదీర్, లావణ్య, మంగయ్య, విద్యార్థులు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తను పలువురు నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కోరె ప్రభాకర్ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాదపడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గ్రామానికి చేరుకొని బాధితుడిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహారావులు, లింగమూర్తిచారి, గుటుకుల సంపత్, జన్ను రాజశేఖర్, యాకయ్య, సదానందం, కుండె రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, ఫిబ్రవరి 28(ప్రభాత వార్త):

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం డిపోమేనేజర్ పద్మావతికి పలు వివరాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభాకర్, గూడెల్లి రాంచంద్రయ్య, సోమన్నలు మాట్లాడుతూ డిపోలో సుమారు 130కి పైగా ఉన్నారని, వీరికి 2017నుండి పీఆర్సీ సవరించిన ఆర్పీసీఈఎల్, గ్రాటివిటీ, ఏరియర్స్, టీఎస్సీ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పేస్కేలుకు అనుగుణంగా సుమారు రూ.1లక్ష నుండి 2లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటికి వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి, వెంకన్న, కార్యదర్శిగా గూడెల్లి రాంచంద్రయ్య, కోశాధికారిగా కె.బి స్వామి, ముఖ్య సలహాదారులుగా సిహెచ్. వెంకన్న, డి.బి స్వామి, లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నన్నపనేని రాజు, జీ.ఆర్ చంద్రయ్య, వెంకన్న, గట్టు ప్రభాకర్, దీకొండ వెంకన్న, పాల్గొన్నారు.



## శ్రీరామదండు ఆధ్వర్యంలో అమవాస్య అన్నప్రసాదం పంపిణి

గార్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:



శ్రీరామదండు 108 కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ రామాలయం, పుట్టకోట రామాలయంలో బజారులో భక్తులకు అమావాస్య అన్నప్రసాదాన్ని పంపిణి చేశారు. ఈసందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతు శ్రీరామదండు 108కమిటి ఆధ్వర్యంలో గత8నెలలుగా అమావాస్య అన్నదానాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కట్టా రమేష్, కొదుమూరి రాకేష్, తాళ్ళపల్లి రోహజత్, అజ్మీర హరికిషోర్, కుసుమూరి పూర్ణచందర్, తదితరులున్నారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే ఉత్సవాలు

నెక్కొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మండల మేరు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీర్తి వెంకటేశ్వర్లు మేరు, కొత్తకొండ గణేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు హాజరై కుట్టు మిషన్‌ను ఆవిష్కరించిన విలియమ్స్ హోప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం టైలర్స్ డే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, మేరు జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, మేరు పట్టణ ప్రధాన కార్యదర్శి రామగిరి సతీష్, మేరు కోశాధికారి గట్ల వరుణ్, మేరు సంఘం నాయకులు కీర్తి ఉప్పలయ్య, పొడిశెట్టి సత్యం, కీర్తి సురేష్, కీర్తి కుమార్; పెండ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గుట్టలను కొల్లగొడుతున్న అక్రమార్కులు

కురవి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమార్కులు గుట్టలను కొల్లగొడుతూన్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మామూల్లమత్తులో ఉన్న అధికారులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రం శివారులో అక్రమంగా క్రషర్ నిర్వహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 188సర్వే నెంబర్‌లో ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని అక్రమంగా లీజుకు తీసుకొని తమ పట్టాభూమిలో క్రషర్ పెట్టి ప్రభుత్వ గుట్టలను ఎలాంటి అనుమతులు లేకుండా కొడుతున్నారని అన్నారు. పక్కనే పంటపొలాలు ఉన్న రైతులు, ఏకలవ్య మోడల్‌స్కూల్ విద్యార్థులు బాంబుల మోతకు భయాందోళనకు గురవుతున్నా, పేదలు వేసుకున్న గుడిసెలకు కూతవేటు దూరంలో ఉండడంతో గుడిసేవాసులు నివాసం ఉండలేకపోతున్నారని ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని వెంటనే జిల్లా ఉన్నతాధికారులు సదరు అధికారులపై చర్యలు తీసుకొని క్రషర్ మిల్లును మూసివేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్యే కోటాలో

### ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

నెల్లికుదురు,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



శతాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీకి నమ్మిన విదేయులు జెన్నారెడ్డి కుటుంబానికి చెందిన,మహబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని రాష్ట్ర కోఆర్డినేటర్ తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి,ఇటీవల ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జిల్లాలోని 4గురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకున్న చరిత్ర కలిగిన చరిత్రకారుడు భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. భరత్‌చందర్‌రెడ్డి సేవలను అదిష్టానం గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ ఉపాధ్యాక్షునిగా కర్ణాకర్‌గౌడ్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త





హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్(టు సర్వద సొసైటి) ఉపాధ్యక్షులుగా పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస కర్ణాకర్‌గౌడ్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు చెన్నారావుపేటలో శుక్రవారం వేములపల్లి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షునితో పాటు ఫౌండేషన్ కార్యదర్శిగా దొంతి సంతోష్‌గౌడ్‌లు నియమించినట్లు అధ్యక్షుడు పేర్కొన్నారు. కాగా గతంలో వీరిద్దరు ఫౌండేషన్ కోసం ఎంతో కృషి చేశారన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఫౌండేషన్‌ను మరింత పటిష్టం చేస్తామని సభ్యులంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఉపాధ్యక్షుడు వరంగంటి సంతోష్ కుమార్, కోశాధికారి నూనె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి సంకటి రాజేంద్రప్రసాద్, సలహాదారులు ఈగ సత్యనారాయణ, కుండె మల్లయ్య, గొడిశాల మల్లయ్య, సభ్యులు బొనగాల శ్రీనివాస్, పోతు అశోక్, తాల్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి లో వర్గీకరణ చేయాల్సిందే తుడుం దెబ్బ డిమాండ్

*గంగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవా ర్త*

గంగారంలో శుక్రవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్



మాట్లాడుతూ ఎస్టీలలో లంబాడీలను కలపడం వల్ల ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆదివాసులకు చెందాల్సి న లబ్ధి చెందడం లేదని రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ ఉపాధి పరంగా ఆదివాసీలు పూర్తిగా నష్టపోవడం జరుగుతోందని అన్నారు అందుకే ఎస్టీలలో వర్గీకరణ చేస్తే ఆదివాసీలకు సమగ్ర న్యాయం జరుగుతోందని వారు అన్నారు ప్రపంచ ఆదివాసి మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో మార్చి 8న ఆదివాసి మహిళా సంఘం మహాసభను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు ఆదివాసి ప్రజలు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్ర యాదగిరి జిల్లాకార్యదర్శి చీమల శివకుమార్ గంగారం కొత్తగూడ గూడూరు బయ్యారం గార్ల మహబూబాబాద్ కేసముద్రం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్టి లో వర్గీకరణ చేయాల్సిందే తుడుం దెబ్బ డిమాండ్

*గంగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవా ం*

్తగంగారంలో శుక్రవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఎస్టీలలో లంబాడీలను కలపడం వల్ల ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆదివాసులకు చెందాల్సి న లబ్ధి చెందడం లేదని రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ ఉపాధి పరంగా ఆదివాసీలు పూర్తిగా నష్టపోవడం జరుగుతోందని అన్నారు అందుకే ఎస్టీలలో వర్గీకరణ చేస్తే ఆదివాసీలకు సమగ్ర న్యాయం జరుగుతోందని వారు అన్నారు ప్రపంచ ఆదివాసి మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో మార్చి 8న ఆదివాసి మహిళా సంఘం మహాసభను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు ఆదివాసి ప్రజలు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తుడు ం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్ర యాదగిరి జిల్లాకార్యదర్శి చీమల శివకు మార్ గంగారం కొత్తగూడ గూడూరు బయ్యారం గార్ల మహబూబాబాద్ కేసముద్రం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ సందడి

*గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాల సందడి కొనసాగింది. ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివి రామన్ సైన్స్ ఎఫెక్ట్స్ను ఆవిష్కరించిన రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటారు. ఈమేరకు శుక్రవారం వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ను పోటాపోటీగా ప్రదర్శించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. స్థానిక అరవింద విద్యాలయంలో, బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్డేను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, హెచ్ఎం బి సదాశివలు తెలిపారు. అదేవిధంగా గుండెంగ, ం ా జ న ్ ఎ ్ ల్లి యుపిఎస్లలో కూడా ఈ కార్యనక్రమాలు నిర్వహించనట్లు ఆయా హెచ్ఎంలు తెలిపారు.



## ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు ఆపండి

*గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ప్రభుత్వ భూముల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేసారు.



ఈమేరకు శుక్రవారం తహసిల్ కార్యాలయంలో డిటి కోమలకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ గిరిజన చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ప్రభుత్వ భూమిగా గుర్తించిన స్థలంలో చేపట్టిన నిర్మాణాలను నిలుపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగె నాగేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, లింగాల కిరణ్‌కుమార్, పడిగ మంగయ్య, కొట్టెం వజ్జయ్య, ఈసం మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు

### స్పందించిన జిల్లా, మండల యంత్రాంగం

*గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని చకృతండాలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో ఏర్పడిన అంతరాయం తొలిగిపోయింది. తండాకు నీటి సరఫరా చేసే భగీరథ పైపులైన్ గేట్‌వాల్ సమీపంలో ఏర్పడిన అంతరాయం కారణంగా నాలుగు రోజులుగా తండాలో నీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో ప్ర త్యా వ న్నా య ం గా తండావాసులకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసారు. భగీరథ మంచినీటి సరఫరా నిలిచిపోయిన పరిస్థితిపై పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో అధికార యంత్రాంగం స్పందించి శుక్రవారం తండాకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించారు. పైపులైన్ తవ్వి పరిశీలించినప్పుడు పైపులకు అడ్డంగా తాటికాయ ఇరుక్కున్నట్లు గుర్తించి దానిని తొలిగించారు. నిరుపయోగంగా ఉంటున్న ఓహెచ్ఎస్ఆర్‌ను పరిశీలించి వెంటనే దానిని ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. జిల్లా పంచాయతి అధికారి హరిప్రసాద్, భగీరథ ఇఇ కృష్ణారెడ్డి, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, ఎఇలు సతీష్, దినేష్‌లు స్వయంగా తండాను సందర్శించి పైపులైన్ మరమ్మతుల పనులను పర్యవేక్షించారు. భగీరథ, పంచాయతి సిబ్బంది ఈ మరమ్మతు పనుల్లో పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఆత్మీయభరోసా అమలు చేయాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

ఉపాధిహామీ జాబ్‌కార్డు ఉన్న భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా ఆత్మీయభరోసా పథకం అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ కోరారు. కేసముద్రంలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పనిదినాలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయభరోసా ద్వారా భూమిలేని ఉపాధి కూలీలకు లబ్ధి చేకూర్చాలన్నారు. ఎన్నికల ముందు ప్రతి పేద కుటుంబానికి దీనిని వర్తింపజేస్తామని చెప్పి ఇప్పుడు పని దినాల నిబంధనలు పెట్టడం సరైందికాదన్నారు. ఇది పేద కుటుంబాల వారిని మోసగించడమేనని విమర్శించారు. కేసముద్రం ప్రాంతంలో పసుపు పండించే రైతులు అధికంగా ఉన్నందున పసుపుబోర్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, గుగులోతు కేస్య, జాటోతు వెంకన్న పాల్గొన్నారు.







## ఘనంగా జాతీయ సైన్స్ డే

*కొత్తగూడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హెచ్ ఎం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలిపారు. శాస్త్రీయ పరిశోధనకు గౌరవసూచకంగా భారత ప్రభుత్వం 1987 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటుందని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవం సందర్భంగా జంతు, వృక్ష, భౌతిక, రసాయన శాస్త్రాలలోని వివిధ అంశాలను





రంగులతో బొమ్మలు వేయించి వివరించడం జరిగిందని, 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులు 30 ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరిగిందన్నారు. వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు . ఈ కార్య క్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె. వీరస్వామి, బి. నారాయణ, బి అలలు, అరుణ, సంధ్య ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోగుళ్లపల్లి లో.......... మండలంలోని పొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం నెల్లుట్ల భాస్కర్ మాట్లాడుతూ సర్ సివి రామన్ దేశం గర్వించదగిన శాస్త్రవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసయ్య, ఎం సుమన్, ఎం రాజ్ కుమార్, సిహెచ్ దేవి, ఎం మాధవి, పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభలు విజయవంతం చేయండి

*కొత్తగూడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిలుకూరి వెంకటేశ్వర్లు, సామల నర్సయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పద్మశాలి మండల అధ్యక్షులు కుసుమ రాజన్ బాబు, దేవులపల్లి రాజు అధ్యక్షతన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 8, 9 తేదీలలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో 17వ అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సంఘ ఐక్యతను ప్రభుత్వాల దృష్టి తీసుకుపోయి వాటి పరిష్కారానికి సమాజ ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని పట్టుదలగా తీసుకోవడం జరిగిందన్నారు. పద్మశాలి బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అనుమాల వెంకటేశ్వర్లు , కోశాధికారి బొమ్మ వెంకటేశ్వర్లు, మార్కండేయ గుడి చైర్మన్ కారం కొండ వీరన్న, మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు ములుక కృష్ణమూర్తి, డాక్టర్ పరికిపండ్ల అశోక్ మామిడాల శ్రీనివాస్, వెలదండి వేణు, సామల రమేష్, దేవుళ్ళపల్లి , కుసుమ రాజేశ్వరి, గడ్డం రాజు, కొండలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రకడ్బందీగా నిర్వహించాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి**

*మహబూబాబాద్ బ్యూరో,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:*

ఇంటర్మీడియెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్ లో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మ చారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 5నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నందున పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి అయిందని, ప్రశ్నపత్రాలు జిల్లాలకు చేరుకున్నాయని, రేపటి నుండి ప్రశ్నపత్రాలు స్ట్రాంగ్‌రూం నుండి పోలీస్‌స్టేషన్‌కు చేరుతాయన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉండాలని, సమీపంలోని జీరాక్స్ షాపులు మూసివేయాలని, పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్‌లు అనుమతి లేదని, విద్యార్థులు పూర్తిగా చెక్ చేసిన తర్వాతే లోపలికి పంపాలన్నారు. ఇన్విజిలెటర్లు, ఇతర సిబ్బంది ఎవరు కూడా సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లరాదన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.



**-అదేవిధంగా ఎల్‌ఆర్‌ఎస్‌పై సమీక్షిస్తూ..**

ఎల్‌ఆర్‌ఎస్-2020కింద 25లక్షల ధరఖాస్తులు వచ్చాయని గత సెప్టెంబర్-2024లో కొన్ని మాత్రమే క్రమబద్ధీకరణ జరిగాయని, ఎల్‌ఆర్‌ఎస్ సులభతరం చేసేందుకు ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని, లక్షా 90వేల వరకు ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తులు ఆమోదించేవాటికి మార్చి 31వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే రుసుంలో 25శాతం మినహాయింపు ఉంటుంద న్నారు. ఆగస్టు26,2020 వరకు 10శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్‌లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. క్రమబద్ధీకరించని భూముల్లో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి ఉండదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి ఎస్.కె మధార్, తొర్రూరు ఆర్డివో గణేష్, డిపిఓ హరిప్రసాద్, డిఈవో రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు రవీందర్, శాంతికుమార్, ఉదయ్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇరిగేషన్ 4, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం 7, మిషన్ భగీరథ 15, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం 28, విద్యుత్ 11 మొత్తం 65 పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా పూర్తి చేయాలి అన్నారు. ముఖ్యంగా స్నానఘట్టాలు, రహదారులు, తాగునీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు



సమన్వయంతో పని చేసి పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు నిరాటంకంగా పర్యవేక్షణ చేయాలని, పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయ శాఖ డిఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు

**-కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-న్యూ కేంబ్రిడ్జిలో ఘనంగా గ్రాడ్యుయేట్ డే వేడుకలు**

*కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. కాటారం మండలకేంద్రంలోని న్యూ కేంబ్రిడ్జి హైస్కూల్‌లో శుక్రవారం నేషనల్ సైన్స్‌డేను పురస్కరించుకొని గ్రాడ్యుయేట్ డే మరియు అన్యూవల్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి బాగా




చదువుకొని తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్య అనేది తరగని అస్తి అని, చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రాడ్యుయేట్‌లుగా ప్రమోట్ అయిన ఎల్కేజీ, యుకేజీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అన్నమనేని సాయి వాణి, ప్రిన్సిపాల్ అన్నమనేని పృథ్వీధర్ రావు, ట్రస్మా జిల్లా సెక్రటరీ వీరమనేని సంపత్ రావు, న్యూ కేంబ్రిడ్జి వ్యవస్థాపకులు తాటి శ్రీనివాస్ గౌడ్, ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన, హెడ్ కానిస్టేబుల్ గుండు నాగభూషణంను ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి, ఆయన సతీమణి పద్మకు గృహోపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు, ఏదేని సమస్య ఉంటే రిటైర్డ్ ఉద్యోగులు తనను సంప్రదించాలని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, పోలీసు అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన నాగ భూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో సర్వేవివరాలు పక్కాగా నమోదుచేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి ఎంపీడీఓలతో డేటాఎంట్రీ ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వేలోని వివరాలను నమోదు కాని కుటుంబాల కోసం ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగిన సర్వేలో భాగంగా వచ్చిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో, అలాగే మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని? వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి అయ్యిందా? లేదా? అని కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, ప్రజాపాలన సేవాకేంద్రాలు, టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా, అలాగే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకి సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలను త్వరగా పరిశీలన పూర్తిచేసి, గ్రామాల వారీగా తుది జాబితాను తయారు చేయాలన్నారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఖచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా జాబితాలను తయారు చేయాలని, నిబంధనలను పాటించకుండా అనర్హులను జాబితాలో చేరిస్తే ఆయా పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ మాతృనాయక్, ఎంపిడిఓలు, తదితరులు, పాల్గొన్నారు.



## ఏకశిలలో ఘనంగా సైన్స్ ఫేర్ వేడుకలు

ఐనవోలు,ప్రభాతవార్త

మండలంలోని పున్నేలు క్రాస్ రోడ్ సమీపంలో గల ఏకశిల సిబిస్ఇ స్టేట్ స్కూల్స్ లో సైన్స్ ఫేర్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు అద్భుతమైన శాస్త్రీ య ప్రతిభ కనబరిచి,పాఠశాల స్థాయి బహుమతులకు ఎంపిక య్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా. గౌరు తిరుపతి రెడ్డి శుక్రవారం తెలిపారు. మిషన్ ఇనోవే షన్స ఆఫ్ ఏకశిల



అనే ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డా. శ్రీ గౌరు తిరుపతి రెడ్డి హాజరై విద్యార్థుల గైడ్ టీచర్ సహకారంతో తయారు చేసిన సుమారు 407 ప్రాజెక్టులను పరిశీలించి,బహుమతులకు ఎంపి కైన విజేతులను,ఉపాధ్యాయుల ను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ యన మాట్లాడుతూ జనాభా అతి గా పెరుగుతున్న దృష్ట్యా తదను గు ణంగా సైన్స్ ఆవిష్కరణలు జరిగి నప్పుడు మాత్రమే మానవ జీవనం సాధ్యమన్నారు. అందువలన వా య, ప్రయ్యసలకొర్చి గణితం, సా మాన్యశాస్త్రం, సాంఘిక శాస్త్రంలకి సంబంధించిన అటల్ టింకరింగ్ ల్యాబుల్ని ఏర్పాటు చేశామని, సైంటిఫిక్ కోణంలో విద్య కొనసా గాలని ఇలాంటి సైన్స్ ఫేర్ శాస్త్రీయ అవగాహన సదస్సు నిర్వహిస్తూ, విద్యార్థుల్లో దాగివున్న సృజనా త్మకతను వెలికి తీస్తున్నామన్నా రు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి బాబా మాట్లాడుతూ భవిష్య త్ తరాలకు ఉపయోగపడే ఆధుని క ప్రయోగశాలలు,నిష్ణతులైన శిక్షకు లను ఏర్పాటు చేసి,శాస్త్రీయ విధా నాలను బోధింప చేస్తున్నామన్నా రు. రేపటి భారతవానికి యువ సైం టిస్టులను అందించాలనే సంకల్పం మిషన్ ఇన్నోవేషన్ ఇన్ ఏకశిలా అ నే నినాదంతో ముందుకు వెళ్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పా ఠశాల వైస్ ప్రిన్సిపల్ రవి కిరణ్,మా థ్స , సైన్స్, సోషల్ గైడ్ టీచర్,ఇత ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

## పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**కలెక్టరేట్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం..**

ప్రభాతవార్త సుబేదారి:

మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇందుకుగాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 తేదీ వరకూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67మంది డిపార్ట్మెంట్ అధికారులు, 67 మంది సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో 6339 మంది బాలురు, 5671 మంది బాలికలు మొత్తం 12010 విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విభాగాల శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఎల్పీఓ గంగాభవాని, పోస్టల్ అధికారి పాపాజీ, ఆర్టీసీ ఆర్ఎం ధరమ్ సింగ్, ఏటీవో అన్వర్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి, ఎంవిఐ వేణుగోపాల్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి**

ఫిబ్రవరి 28, ప్రభాతవార్త బాలసముద్రం :

రాష్ట్రంలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసిపి ఐ(యు) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాస్ సావిత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు కాజీపేట తాసిల్దార్ కార్యాలయంలోని తాసిల్దార్ బావు సింగ్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ సావిత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల కావస్తుందని ఈ 15 నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లి రావడం తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన ఎన్నికల వాగ్దానాల అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని దీనిని ఆసరాగా తీసుకొని కార్పొరేట్ శక్తుల కొమ్ము కాసే ఫాసిస్టు బిజెపి, అవినీతి నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ సమాజాన్ని మరోసారి మోసం చేయుటకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ యొక్క వైఫల్యాలను వాడుకుంటున్నాయని ఇది రాష్ట్ర భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదని తక్షణమే రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు ఆకాంక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలకులు ప్రజలు ఇచ్చిన సదవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇది ఏ మాత్రం క్షమాహారం కాదని ఎం సి పి ఐ (యు) హెచ్చరిస్తున్నది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాదారులు ఆక్రమిస్తున్నారని పేద రైతుల పంట పొలాలను ఈ ప్రభుత్వం పరిశ్రమల స్థాపన పేరుతో కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఉవ్విళ్ళూరుతున్న విధానం ప్రైవేటీకరణకు కార్పొరేట్ విధానానికి ఎర్ర తివాచి పరిచిన నాతో తెలుగుదేశం టిఆర్ఎస్ పార్టీలు ప్రజలు తిరస్కరించిన విషయం కానీ గత కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకించిన విషయం కానీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గమనించకపోతే తెలంగాణ సమాజం క్షమించదని హెచ్చరించారు. ఓట్ల కోసం చేసిన ఆరు గ్యారెంటీల హామీలను తక్షణమే అమలు చేయాలని, విద్యా వైద్యం ఉపాధి మహిళా రంగాలకు రానున్న బడ్జెట్లో 40 నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు ఏళ్ల తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ప్రభుత్వ భూములకు ఇండ్ల పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా కార్పొరేట్ వైద్యాన్ని రద్దు చేయాలని ప్రవేటు విద్యా వైద్యాన్ని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన మిర్చి పసుపు రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని పంటలకు మద్దతు ఇచ్చే విధంగా బోనస్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. చట్టసభల్లో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే విధంగా రానున్న శాసనసభలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని మహిళా రిజర్వేషన్ కూడా 50 పెంచాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సభ్యులు విజయ్ నవనీత, మోనిక తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**సంస్థ నిర్వీర్యానికి కారణమైన మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ను వెంటనే తొలగించాలి**

**టీజీఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ**

ఫిబ్రవరి 28, ప్రభాతవార్త బాలసముద్రం :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని ఆర్టీసీ జేఏసీ నాయకులు విమర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం హన్మకొండ బస్టాండ్ లో సమ్మె సన్నాహాలపై ఆర్టీసీ కార్మికులకు, మరియు ప్రయాణికుల వివరిస్తూ జేఏసీ నాయకులు కరపత్రాలు పంచారు. అనంతరం బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో వరంగల్ రీజియన్ సమ్మె సన్నాహక సమావేశం జేఏసీ ఆధ్వర్యంలో జరిగింది. జేఏసీ ఏర్పాటుచేసిన సమ్మె సన్నాహక సమావేశంలో జేఏసీ నాయకులు ఈదురు వెంకన్న, తామస్ రెడ్డి. మోలానా, యాదయ్య, వి కే స్వామి లు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి గత ప్రభుత్వం గెజిట్ జారీ చేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా కేవలం అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని జేఏసీ నాయకులు విమర్శించారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చి సంవత్సరం దాటిన నేటి వరకు యాజమాన్యం ఎన్నికల నిర్వహించలేదని విమర్శించారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ తిరిగి వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేయడాన్ని జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఆర్టీసీని అంతం చేయడానికి ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సుల ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జేఏసీ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీని అభివృద్ధి చేస్తామని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి సంస్థను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చింది, కానీ ఇచ్చిన హామీని తుంగలో తొక్కి సంస్థ ఉనికికి ప్రమాదంలోకి నేడుతూ మూకుమ్మడిగా ప్రైవేటు ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ప్రవేశపెట్టడాన్ని జేఏసీ తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ ఉనికి దెబ్బ తగిలే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందని విమర్శించారు. ప్రధానంగా ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా ఆర్టీసీని మరింత ఊబిలోకి నెట్టే విధంగా చేయడాన్ని జేఏసీ తీవ్రంగా విమర్శించింది. తక్షణమే ప్రభుత్వం ఎండి ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని జేఏసీ నాయకులు అన్నారు. ఎలక్ట్రికల్ బస్సుల వలన ఉద్యోగస్తులు తగ్గిపోయి డిపోలన్నీ నిర్వీర్యమైపోతున్నాయని, అంతేకాక అన్ని డిపోల్లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులు వస్తే ముందు అధికారుల ఉద్యోగాలకు ఉప్పు ఏర్పడుతుందని అన్నారు. తక్షణమే ఆర్టీసీ అధికారులు జేఏసీకి మద్దతు తెలపాలని అన్నారు . ఈ సమావేశానికి అతిధులుగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ తామస్ రెడ్డి, మోలానా యాదయ్య లు హాజరైనారు. వెంటనే ఈ క్రింది డిమాండ్ ను పరిష్కరించాలని అన్నారు. 1) ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలన్నది మా ప్రధాన డిమాండ్ అని, 2) యూనియన్ల పునరుద్ధరణ ఉద్యోగ భద్రత, 3) 2021 వేతన సవరణ, 4) ప్రభుత్వం ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్తో యాజమాన్యానికి 27. 1. 2025న సమ్మె నోటీసు ఇచ్చామని అన్నారు. లేబర్ కమిషనర్ యూనియన్లను మేనేజ్మెంట్ను కన్సిలేషన్ మీటింగ్ పిలవగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో మేనేజ్మెంట్ చర్చలకు రాలేదని విమర్శించారు. కానీ ఎండి సజ్జనార్ ఔట్సోర్సింగ్ డ్రైవర్లను నాలుగు నెలలకు గాను తీసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడాన్ని ఎన్నికల కోడ్ యాజమాన్యం వర్తించదని విమర్శించారు. రెగ్యులర్ ప్రాతిపదిక న రిక్రూట్మెంట్ చేయాలని, ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఈ క్రింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. 1) ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 2) ఉద్యోగ భద్రత, 3) యూనియన్లకు పునరుద్ధరణ, 4) 2021 వేతన సవరణ, 5) ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వ కొనుగోలు చేసి ఆర్టీసీ ఇవ్వాలని, 6) రిటైర్మెంట్ అయిన వారికి వెంటనే బకాయిలు చెల్లించాలని, చర్చల ద్వారా పై డిమాండ్ లు పరిష్కరించాలని, సమ్మె కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, యాజమాన్యంపై ఉందని కాబట్టి వెంటనే చర్చలకు పిలవాలని జేఏసీ నాయకులు ఈదురు వెంకన్న , థామస్ రెడ్డి, మోలానా, యాదయ్యలు డిమాండ్ చేశారు. మిగిలిన సంఘాలు కూడా కార్మిక సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జేఏసీలో కలవాలని లేని పక్షంలో ఆ యూనియన్ల పై కార్మిక వ్యతిరేకత తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ జేఏసీ నేతలు ఎం శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, జి ఎస్ పాణి, యు ఆర్ కృష్ణ, కే. ఎల్లయ్య, ఎం రవీందర్, వి సి కుమార్, పి రవీందర్, పి శ్రీనివాస్, ఏ. మురళి, పాల్గొన్నారు.







# తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగారు

*ఫిబ్రవరి 28, ప్రభాతవార్త బాలసముద్రం :*

రాష్ట్రంలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసిపి ఐ(యు) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హనుమకొండ తాసిల్దార్ కార్యాలయంలోని నయాబ్ తాసిల్దార్ రంజిత్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల కావస్తుందని ఈ 15 నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లి రావడం తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన ఎన్నికల వాగ్దానాల అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని దీనిని ఆసరాగా తీసుకొని కార్పొరేట్ శక్తుల కొమ్ము కాసే ఫాసిస్టు బిజెపి, అవినీతి



నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ సమాజాన్ని మరోసారి మోసం చేయుటకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ యొక్క వైఫల్యాలను వాడుకుంటున్నాయని ఇది రాష్ట్ర భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదని తక్షణమే రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు ఆకాంక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలకులు ప్రజలు ఇచ్చిన సదవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇది ఏ మాత్రం క్షమాహారం కాదని ఎం సి పి ఐ (యు) హెచ్చరిస్తున్నది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాదారులు ఆక్రమిస్తున్నారని పేద రైతుల పంట పొలాలను ఈ ప్రభుత్వం పరిశ్రమల స్థాపన పేరుతో కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఉవ్విళ్ళూరుతున్న విధానం ప్రైవేటీకరణకు కార్పొరేట్ విధానానికి ఎర్ర తివాచి పరిచిన నాతో తెలుగుదేశం టిఆర్ఎస్ పార్టీలు ప్రజలు తిరస్కరించిన విషయం కానీ గత కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకించిన విషయం కానీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గమనించకపోతే తెలంగాణ సమాజం క్షమించదని హెచ్చరించారు. ఓట్ల కోసం చేసిన ఆరు గ్యారెంటీల హామీలను తక్షణమే అమలు చేయాలని, విద్యా వైద్యం ఉపాధి మహిళా రంగాలకు రానున్న బడ్జెట్లో 40 నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు ఏళ్ల తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ప్రభుత్వ భూములకు ఇండ్ల పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా కార్పొరేట్ వైద్యాన్ని రద్దు చేయాలని ప్రవేటు విద్యా వైద్యాన్ని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన మిర్చి పసుపు రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని పంటలకు మద్దతు ఇచ్చే విధంగా బోనస్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. చట్టసభల్లో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే విధంగా రానున్న శాసనసభలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని మహిళా రిజర్వేషన్ కూడా 50 పెంచాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సభ్యులు సురేష్, రవి, సిద్దు, లత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటు.

### సంగ్నె లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. డిఆర్డిఓ కౌసల్యదేవి

*వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*

గ్రామీణ మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలనే లక్ష్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలోని సంగ్నె, గీసుగొండ మండలాల్లో నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాగా శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, (డిఆర్డిఓ) జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యాదేవి, జెడ్పి సీఈవో రాజిరెడ్డి తో కలిసి సంగెం మండల కేంద్రంలో శాంతి మండల సమైక్య భవనంలో ఏర్పాటుచేసిన నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించి తగిన సలహాలు సూచనలు చేశారు. జిల్లాలో ప్రప్రమంగా ఏర్పాటు చేస్తున్న ఈ కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రస్తుతం టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన బాధిత కుటుంబాల మహిళలకు వివిధ రకాల నైపుణ్యాల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి టెక్స్టైల్స్ పార్కులో ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. త్వరలో ప్రారంభించనున్న నైపుణ్యాల అభివృద్ధి శిక్షణా కేంద్రాలను గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్శనలో డిఆర్డిఓ కౌసల్యదేవి జెడ్పి సీఈవో రాజిరెడ్డి అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి డిపిఎం మునిగాల దయాకర్ తాసిల్దార్ ఎంపీడీవో రవీందర్ ఏవో యాకయ్య మండల సమైక్య ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బైండోవర్ ఉల్లంఘనపై ఇద్దరికి జరిమానా

*కేసముద్రం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని గిర్నితండా, అమీనాపురం గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులకు బైండోవర్ నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో తహసిల్దార్ జరిమానా విధించారు. సంబంధిత వివరాలను గూడూరు ఎక్సైజ్ సిఐ



భిక్షపతి వెల్లడించారు. గిర్నితండాకు చెందిన బానోతు పద్మ, అమీనాపురంకు చెందిన అంగోతు జ్యోతిలు గతంలో నాటుసారాయి అమ్ముతూ పట్టు పడగా వీరిద్దరిని వేరువేరు తేదీల్లో యేడాది క్రితం తహసిల్దార్ దామోదర్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని, కాగా వీరిద్దరు బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి మళ్లీ నాటు సారాయి అమ్ముతూ పట్టు పడగా శుక్రవారం మరోమారు వీరిని తహసిల్దార్ ముందు హాజరుపరచగా వీరికి రూ.50వేల చొప్పున జరిమానా విధించారని తెలిపారు. కాగా ఆ మొత్తాన్ని వీరిద్దరు ఛలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించారని సిఐ తెలిపారు.

# హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ టీమ్ ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

శుక్రవారం నుంచి మార్చి 4వ తేది మధ్య తమిళనాడులోని పెరియార్ యూనివర్సిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ (బాలురు) టోర్నమెంట్ టీం ను ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. వీరిలో విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నుంచి ఎ.టింకు లాల్, నర్సంపేట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి బి.సాయికుమార్, వరంగల్ సి.కే.ఎం.ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ నుంచి కే. శ్రీరామ్, ఎం.కార్తీక్, హన్మకొండ కాకతీయ డిగ్రీ కాలేజీ నుంచి బి.శివాజీ, ఖమ్మం ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజీ నుంచి పి.రామారావు, డి.రవికిరణ్, పి.నివాస్, హన్మకొండ న్యూసైన్సు డిగ్రీ కాలేజీ నుంచి మహమ్మద్ గౌస్‌పాషా, హన్మకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ నుంచి డి.శ్రీనివాస్, కే. వినీష్, వరంగల్ ఎల్.బి.కాలేజీ నుంచి వి.సాయికృష్ణ, యూనివర్సిటీ కాలేజీ నుంచి ఎస్.అరవింద్, మంచేరియాల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి బి.సంతోష్, వరంగల్ కిట్స్ కాలేజీ నుంచి ఎం. రోహిత్, ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నుంచి ఎం. వెంకటేష్ పాల్గొంటారని, వీరికి కోచ్ కం మేనేజర్‌గా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వ్యాయమ అధ్యాపకులు బి. రమేష్ వ్యవహరిస్తారని అయన ఒక ప్రకటనలో తెలిపారు



# మానవ అభివృద్ధిలో సైన్స్‌పాత్ర కీలకం!

### - కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

మానవ మనుగడ, అభివృద్ధిసైన్స్‌తో ముడిపడి ఉందని, సైన్స్ ప్రతీరంగంలో దోహదపడుతుందని దీనితో సమాజం పురోగమిస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలసైన్స్ విభాగం ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఉపకులపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరిజ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్(టాస్) ఉప అధ్యక్షులు ఆచార్య సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆచార్య సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జోనల్ కోఆర్డినేటర్ ఆచార్య లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కే యూ వి సి ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ప్రతి రంగానికి విస్తరించిందని సైన్స్ తో పాటు సాంకేతిక అభివృద్ధి ఎంతగానో జరుగుతుందని. రానురాను ఇది కృత్రిమ మేధాస్థాయికి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో సైన్స్ మరింత విస్తరించే అవకాశం ఉందని అయితే సైన్స్ పట్ల విద్యార్థులు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆచార్య సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం నాటి నుండి నేటి వరకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో పురోగతి సాధించామని, సైన్స్‌తో పాటు సాంకేతిక విద్యను కూడా అభివృద్ధి పదములోనికి తీసుకుపోవడానికి ఆధునిక పరిశోధనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ దేశం 2047నాటికి వ్యవసాయ, యువత, పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి సాధించే దిశగా భారతదేశం ముందుకు పోతుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా భారతదేశం పయనిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం ఉత్పాదకరంగాలను అభివృద్ధి చేయడానికి సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ విద్యార్థులకు హెల్త్ చెకప్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

నేటి యువత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ సాంకేతిక సమాచార సాధనాలు ఉపయోగిస్తూ ఆ వస్తువులనే జీవితంలో భాగంగా మార్చుకుంటూ ఎలాంటి శారీరక శ్రమ లేకపోవడం వల్ల, సరైన పోషకాల ఆహారం తీసుకోకపోవడం వల్లవారి యొక్క జీవనం, ఆరోగ్యం అనేక ఒడిదొడుకులకు గురవుతున్న నేపథ్యంలో కేయూ విద్యార్థుల అందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా గురువారం కేయూలో స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్, కేయూ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ప్రత్యేకంగా విద్యార్థినిలకు హెల్త్ చెకప్ కార్యక్రమం మొట్టమొదటిసారిగా యూనివర్సిటీ సమ్మక్క ఉమెన్ హాస్టల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కే ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడుతూ యువత ఎప్పుడూ ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే దేశం ముందుకు పోతుందని ఒక మనిషికి ఆరోగ్యాన్ని మించిన సంపద ఏమీ ఉండదని సరైన ఆహారం తీసుకున్నప్పుడు సమయానికి సమయంలో నిద్రించినప్పుడు మాత్రమే ఉత్సాహవంతంగా మీ చదువులు కొనసాగించడానికి ఆస్కారం ఉంటుందని అది భద్రమైన జీవన విధానానికి కొలమానం అవుతుందని తెలిపారు. అనారోగ్యంగా ఉన్న 153మంది విద్యార్థులు బీపీ, షుగర్,పల్స్, ఈసీజీ, వైటల్ చెక్ అప్, బిఎంఐ తదితర పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి.నిరంజన్ శ్రీనివాస్ నిర్వహించగా గైనకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ అమతుల్ హప్యా ఆధ్వర్యంలోని డాక్టర్ల బృందం పేషెంట్ లను పర్యవేక్షించారు. వాగ్దేవి ఫార్మసీ కాలేజీ ఉచిత మందులు అందచేశారు. విశిష్ట అతిథిగా రిజిస్ట్రర్ ప్రొఫెసర్ రామచంద్రం, గౌరవ అతిథులుగా యూనివర్సిటీ క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మనోహర్, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్పి రాజ్‌కుమార్, అడిషనల్ డైరెక్టర్స్ డాక్టర్ సుజాత, డాక్టర్ నరేందర్, సమ్మక్క హాస్టల్ డైరెక్టర్ రుమానా అబుద్దిన్, ప్రియాంక పిఆర్ఓ పృథ్వీరాజ్, మేడికోర్ ఆస్పటల్ క్యాంప్ ఆఫీసర్ ప్రవీణ్ విద్యార్థినిలు పాల్గొన్నారు

## ప్రపంచానికి గొప్పశాస్త్రసవేత్తలను అందించిన దేశం భారతదేశం

### - కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

ప్రపంచానికి గొప్ప శాస్త్రవేత్తలను అందిచిన దేశం భారతదేశం అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు, జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ అద్యక్షతన, సెనెట్ హాల్‌లో నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్యబట్ట, వరహమిర, భాస్కరా, చరక లాంటి శాస్త్రవేత్తలను అందించిన గొప్పదేశం భారతదేశం అన్నారు. సర్ సి వి. రామన్ లాంటి నోబెల్ శాస్త్రవేత్తలను అందించిన దేశం అన్నారు. పరిమిత



వనరులు, ప్రయోగ శాలలతో ముందుకు వెళ్ళాంమన్నారు. భారతదేశ ప్రగతి సైన్సుపై ఆధారపడి ఉందన్నారు. ఉత్సుకత తో ఏదైనా సాధ్యమన్నారు. సర్ రోనాల్డ్ రోస్ లాంటి గొప్ప గొప్ప వ్యక్తులు అందుబాటులో ఉన్న వనరులు, వసతులతో గొప్ప గొప్ప సమాజహిత పరిశోధనలు తీసుకోని వచ్చారన్నారు. హైదరాబాద్ సి మెట్ పూర్వపు సంచాలకులు ఆచార్య ఎన్.ఆర్. మునిరత్నం మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే, తక్కువ ఖర్చు, దేశీయ టెక్నాలజీ తో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు అన్నారు. ఒక చిన్న పిన్నీస్ కుడా సృజనతోనే వచ్చిందని, గొప్పతనం ఏమిటి అంటే అది తయారైన తరువాత ఎటువంటి మార్పులకు లోను కాలేదన్నారు. భారతదేశంలో 120 పైగా యునికార్న్ కంపని లు, స్టార్ట్ అప్‌లు ఉన్నాయన్నారు. ప్రాజెక్ట్ తయారీ ప్రారంభంలో యువ పరిశోధకుడు పరిశోధనపై స్వాట్ ఎనాలసిస్ చేయాలన్నారు. దేశీయంగా ఎన్నో ఆవిష్కరణలు జరిగాయని, విలువైన మూలకాల లభ్యత జరిగిందని, పరిశోధన సామర్థ్యాలు ఉంటె ఆవిష్కరణలకు కొదువ లేదన్నారు. హైదరాబాద్ ఎన్.జి.ఆర్.ఐ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ పి.సెంథిల్ కుమార్ మాట్లాడుతూ సైన్సులో ఉత్సుకత ప్రధానం అన్నారు, ఖగోళవిజ్ఞానంపై ఎన్నోనూతన అంశాలు ముడిపడి ఉన్నాయన్నారు. గ్రహాలకదలిక, నివాసయోగ్యత, వాతావరణం ఇవి అన్ని భూగ్రహంపై నుంచి పరిశోధనకు మూలం అయినవన్నారు. అందరికృషి తో భుగ్రహాన్ని కాపాడుకోవాలన్నారు. భూమిమీద మాత్రమే మానవ మనుగడకు ఆస్కారం ఎక్కువ ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్రుత్వం, క్విజ్ పోటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, డీన్ ఆచార్య జి.హనుమంత్, సదస్సు కోఆర్డినేటర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, కాంపస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మమత ప్రసంగించారు, గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ భారవిశర్మ స్వాగతం పలుకగా, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల వందన సమర్పణ గావించారు, సభ ప్రారంభం లో జ్యోతి ప్రజ్వలన తో పాటు, సి వి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ అనిత రెడ్డి తో పాటు ఆచార్య ఎన్.ప్రసాద్, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య జి.షమిత, డాక్టర్ మంజుల, డాక్టర్ పద్మజ, ఆచార్య సి.జే.శ్రీలత, డాక్టర్ కనీజ్ ఫాతిమా, డాక్టర్ సుజాత, డాక్టర్ టి. శాస్త్రి, డాక్టర్ శ్రీనివాస్ ముంజుంతోపాటు బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఉత్తమ జ్ఞానాన్ని పొందాలి

*పర్వతగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నేడు మన దేశం గర్వించే విజ్ఞాన శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీతి చంద్రశేఖర్ వెంకటరామన్, రామన్ ఎఫెక్ట్ పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా



నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం సంబందించి దాదాపు 50 ఎగ్జిబీషన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి జి. శ్రీనివాస్ సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మనిషి శాస్త్రీయంగా ఎదిగినప్పుడే పరిపూర్ణ జీవితాన్ని అనుభవించగలుతాడని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి మాట్లాడుతూ ఏ దేశమైతే సైన్స్ పరంగా అభివృద్ధి చెందుతున్న ఆదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, సైన్స్ ఉపాధ్యాయులు ఏ.మనోహర్, డి. రవికుమార్, ఎస్ఐ రవీందర్, సిహెచ్ రాజు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

*నర్మెట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

సైన్స్‌తోనే అభివృద్ధి ముడిపడి ఉందని శాస్త్ర సాంకేతిక రంగాలలో కనబరిచినప్పుడే దేశం విజయం సాధిస్తుందని మిషన్ భగీరథ మండల ప్రత్యేక అధికారి వైద్యం శ్రీకాంత్ అన్నారు. తహసిల్దార్ కలకుంట వెంకట



రామానుజాచార్యులు ఎంఈఓ ఐలయ్యతో కలిసి స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను తరగతులను వంట గదిలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యసాధనలో ముందుండాలని, విద్యతోనే విజయాలు సాధించవచ్చునని తెలిపారు. సిబ్బందికి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కంద కాట్ల శ్రీధర్ సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

## దుర్గామాత ఆలయానికి విరాళాలు

*నర్మెట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలోని దుర్గామాత ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో నేడు రేపు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రకటించింది. అధ్యక్షులు బుసఅంజయ్య ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు శుక్రవారంతో పూర్తికాగా ఉత్సవాలకు ఏర్పాట్లను సైతం పూర్తి చేశారు. ఈ క్రమంలో ఆర్యవైశ్య సంఘం రూ.20,116 విరాళం అందించగా, చౌడవరపు శ్రీనివాస్ రూ.20,116లు, వేణుగోపాల్ రెడ్డి రూ.5116లు, ఉమాదేవి కిరాణం హేమా శివకాంత్‌రెడ్డి దంపతులు రూ.5116లు, గుర్రాల మహిపాల్‌రెడ్డి దంపతులు రూ.5016లు, ప్రజ్ఞాపూర్ సంపత్ రూ.5016, బెంగళూరు బేకరీ రూ.5016, ధన్నారపురంజిత్ రూ.5016లు కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిన్నిటి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పొన్నంబాలకృష్ణ, గోపగోని సుదర్శన్, అనంతరెడ్డి, పాతూరి తిరుపతిరెడ్డి, రజనీకాంత్ పాల్గొన్నారు

## అంబేద్కర్ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*పర్వతగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

అంబేద్కర్ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ అధ్యక్షత వహించగా ముఖ్య అథిగా తెలంగాణ అంబేర్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను సారయ్య పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా, విద్య పరంగా, చైతన్యం చేస్తూనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో ఆత్మగౌరవ ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాల వైపు నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని విజ్ఞపితన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచర్ల మహేష్, జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకనంద, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, సిరిపురం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి అరిగెల రామకృష్ణ, తాళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి చొరవతో దేవాదుల జలాలు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

దేవాదుల నీటితో తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి వెంటనే నీటిని విడుదల చేసి కొమరవెల్లి, చేర్యాల, బచ్చన్నపేట ప్రాంతానికి నీటిని అందించాలని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి డిఈ, ఈఈ కి ఫోన్



ద్వారా తెలుపడంతో రెండు రోజులనుండి తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి నీళ్లను విడుదల చేశారని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేసి అన్ని చెరువులు నింపాలని జనగామ ప్రాంత అభివృద్ధి ప్రధాత కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇరిగేషన్ డిఈ తో మాట్లాడడంతో రెండు రోజుల నుండి నీళ్ల విడుదల చేయడం జరిగిందని, అన్ని చెరువులు నింపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సందీప్, నీల రమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వాణి ఉన్నతపాఠశాలలో సైన్స్ దినోత్సవం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వాణి ఉన్నత పాఠశాల బచ్చన్నపేటలో విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసి



ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ప్రాజెక్టులను సందర్శించారు. ఈ ప్రాజెక్టుల గురించి విద్యార్థులు వివరించారు. విద్యార్థులు తయారు చేసిన ఈ ప్రాజెక్టులు పలువురిని, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టులు తయారు చేయడంవలన విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందడమే కాకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మౌనిక, శ్వేత, శ్రీనివాస్, శ్రీలత, స్వాతి, హైమవతి, కపిల్ దేవ్, పాల్గొన్నారు.

## చదువుతోపాటు శాస్త్రసీయతలో రాణించాలి

*తరిగొప్పుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*

విద్యార్థులు చదువుతో పాటు శాస్త్రీయ పరిశోధన రంగంలో కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు బానోతు రవీందర్ అన్నారు. భారత శాస్త్రవేత్త సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం ఫిబ్రవరి 28 తేదీ జరుపుకునే సైన్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి భారతీయ యువ శాస్త్రవేత్తలుగా మారే అభిరుచిని కలిగించాలని, రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుండే సైన్స్‌పట్ల భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, నిత్య జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినపుడే ప్రగతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, తెజావత్ శ్రీనివాస్, నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా, మారోజు కవిత శ్రీ, పుప్పాల సుమలత, ఎం.రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య ,కౌడ లక్ష్మీనారాయణ, జంగ బాబు, తాడికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, కరుణ, సురేందర్ పాల్గొన్నారు.

